RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 331 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 27ఫిబ్రవరి 2025 | వెల : 4/-

# తెలంగాణకు అండగా నిలవండి



- ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా
- సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్
- ప్రధానికి పలు విజ్ఞప్తులు చేసినట్టు వెల్లడి
- ఐదు రాష్ట్ర విజ్ఞప్తులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అవసరం
- క్యాబినెట్ ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లదే
- మెట్రో విస్తరణ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారు
- ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్

అభివృద్ధిలో భాగంగా.. చేపట్టిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహాయం, నిధులు త్వరితగతిన సాధించడమే లక్ష్యంగా ఇవాళ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన జరిగింది. ప్రధాని మోడీని కలిసిన రేవంత్ 5 కీలక ప్రాజెక్టులపై ప్రధానితో కూలంకషంగా చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌పై ప్రధాని మోడీతో చర్చించారు. అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుపై తెలంగాణ బీజెపి నేతల్లో భిన్నాభిప్రాయాలు ఉన్న సంగతి తెలిసిందే. రేవంత్ మాత్రం మోడీ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగా ఉన్నారని, త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని కూడా అభిప్రాయపడ్డారని సీఎం రేవంత్ చెప్పడం ఇప్పుడు తెలంగాణ బీజెపి నేతలని ఇరుకున పెట్టినట్లు అయింది. హస్తిన పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని - మిగతా3లో



## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుంది

దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, - మిగతా3లో

## దోషులైన నేతలపై జీవిత కాల నిషేధం



- జీవితకాల నిషేధం అవసరంలేదు.. ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుంది
- దోషులుగా తేలిన నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనది
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఆరేళ్ల నిషేధం సరిపోతుందని సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



## వారు బతికున్నారన్న నమ్మకంతోనే రెస్క్యూ చేస్తున్నాం

- ఎనిమిది మందిని రక్షించేందుకు అధికార యంత్రాంగం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.
- గ్యాస్ కట్టర్‌లతో టీబీఎం మెషీన్ భాగాలను తొలగిస్తున్నాం
- రెస్క్యూలో పాల్గొన్న వారు రిస్క్‌లో పడకూడదన్న నిర్ణయంతో ముందుకు వెళ్తున్నాం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నాగర్‌కర్నూల్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు అధికార యంత్రాంగం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. గ్యాస్ కట్టర్‌లతో టీబీఎం మెషీన్ భాగాలను తొలగిస్తున్నామని నీటిపారుదల - మిగతా3లో

## తమిళంలో మాట్లాడలేకపోతున్నా.. క్షమించండి

- 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచింది
- చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం
- మహారాష్ట్ర, హరియాణా, ఢిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారు
- 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం



## బెంగళూరు మహానగరంలో నీటికి కటకట



- కొత్త బోర్లు వేయడం కుదరదు!
- బెంగళూరులో వరుసగా మూడో ఏడాది నీటి ఎద్దడి
- ఈసారి వేసవి రాకముందే పడిపోయిన భూగర్భ జలాలు
- రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఐఎస్సీ శాస్త్రవేత్తలు

## హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుతాం

- ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కింది
- లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోంది
- డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది
- పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయింది
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్

హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇవాళ(బుధవారం) బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, - మిగతా3లో



## మోదీ-జిన్‌పింగ్ కజాన్ భేటీ తర్వాతే ఇరు దేశాల సంబంధాలు మెరుగు

- ఇరు దేశాలు పలు అంశాలపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడింది
- ‘అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ కజాన్‌లో భేటీ తర్వాత నుంచి నాటి నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి
- వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి
- చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం”
- చైనా దౌత్యవేత్త

# ఏంటి బ్రో ఇది..

# ఎల్‌కేజీ,యూకేజీ పిల్లల కొట్లాటలా ఉంది

చెన్నై: ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం,బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మధ్య తారా స్థాయికి చేరిన త్రిభాషా సూత్రం వివాదంపై ప్రముఖ హీరో, తమిళగ వెట్రి కళగం (టీవీకే)అధినేత విజయ్ విమర్శలు గుప్పించారు. తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదాన్ని చిన్న పిల్లల కొట్లాటతో పోల్చారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో అత్యధిక అసెంబ్లీ స్థానాల్ని కైవసం చేసుకునే దిశగా, వీలైతే అధికారంలోకి వచ్చేలా టీవీకే అధ్యక్షుడు విజయ్ పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం టీవీకే తొలి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ జాతీయ విద్యావిధానం %- 2020 (చీజూ%-2020) పై మాట్లాడారు. త్రిభాషా సూత్రం ప్రకారం.. రాష్ట్రాలు తప్పనిసరిగా త్రిభాషా (హిందీ, ఇంగ్లిష్, ప్రాంతీయ భాష) సూత్రాన్ని అమలు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ విధానం అమలు చేయకపోతే కేంద్రం రాష్ట్రాలకు నిధులు కేటాయించమని కేంద్రం ప్రకటించిందంటూ వస్తోన్న



ఆరోపణలపై నవ్వారు. త్రిభాషను అమలు చేయాలని కేంద్రం అనడం.. హిందీ కారణంగానే ఉత్తరాదిలో ప్రాంతీయ భాషల పరిధి తగ్గుతుందని, దాన్ని అమలు చేయబోమని డీఎంకే అనడం ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల గొడవలా ఉందని వ్యాఖ్యానించారు. త్రిభాషా సూత్రంపై సోషల్ మీడియాలో డీఎంకే, బీజేపీ చేస్తున్నక్యాంపెయిన్‌ను తప్పుబట్టారు. వీళ్ల సోషల్ మీడియాలో హ్యాష్ ?ట్యాగ్స్‌తో కుటిల రాజకీయం చేస్తున్నారు. ఒకరు డ్యాన్స్ చేస్తుంటే.. మరొకరు పాటపాడుతున్నారు. వీళ్లిద్దరి గొడవ ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల కొట్లాటలా ఉంది. సోషల్ మీడియాలో పోరాటం చేస్తూ మనల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఏంటి బ్రో .. ఇది.. చాలా తప్పు బ్రో అని ఎద్దేవా చేశారు. అదే సమయంలో త్రిభాషా విధానాన్ని విజయ్ వ్యతిరేకించారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. తాము అన్ని భాషలను గౌరవిస్తామని, తమిళనాడు భాషా విధానాన్ని భంగపరిచే ఉద్దేశ్యంతో రాజకీయంగా ఏ భాషనైనా బలవంతంగా రుద్దేందుకు యత్నిస్తే మాత్రం వ్యతిరేకిస్తామన్నారు. త్రిభాష సూత్రం అమలును అంగీకరించకపోతే.. తమిళనాడుకు రావాల్సిన 2 వేల400 కోట్ల నిధులను కేంద్రం నిలిపివేస్తామనడం సరికాదన్నారు. కేంద్రం నుంచి ఆ నిధులను పొందడం తమ హక్కు అని ఆయన అన్నారు. రెండు పార్టీలపై సెటైర్లు వేస్తూ బీజేపీ,డీఎంకేలు.. అవి ఫాసిజం, పాయసం లాంటివి.. వాళ్లు ఫాసిజం, ఫాసిజం, ఫాసిజం అని మాట్లాడుతారు. అవి ఏంటి? పాయసమా? అంటూ సెటైర్లు వేశారు విజయ్.

# కమలం గూటికి శశిధరూర్

**న్యూఢిల్లీ :** మాజీ కేంద్ర మంత్రి శశి థరూర్ కాంగ్రెస్ పార్టీని వీడనున్నారా? కాంగ్రెస్ పార్టీని వీడితే ఆయన ఏ పార్టీలో చేరుతారు..? జాతీయ రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఇదే అంశం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ హైకమాండ్, శశి థరూర్ మధ్య గ్యాప్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన ప్రధాని నరేంద్ర మోదీని మెచ్చుకోవడమే దీనికి కారణమన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే దీనిపై ఆయన కాంగ్రెస్ హైకమాండ్‌కు వివరణ కూడా ఇచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం ఉదయం సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ఫొటో..ఆయన కాంగ్రెస్‌ను వీడుతారన్న ఊహాగానాలకు మరింత బలం చేకూర్చేలా ఉంది. కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత పీయూష్ గోయల్‌తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో థరూర్ షేర్ చేశారు. ఈ ఫొటోలో బ్రిటీష్ ట్రేడ్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ జొనాథన్ రెనాల్డ్స్ కూడా ఉన్నారు. ఈ ఫొటోతో శశి థరూర్ రాజకీయ భవితవ్యానికి సంబంధించిన ఊహాగానాలు జోరందుకున్నాయి. శశి థరూర్ బీజేపీలో



చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.పార్టీలో తన పాత్ర ఏంటో స్పష్టం చేయాలని శశి థరూర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కోరారు. అయితే రాహుల్ గాంధీతో జరిగిన చర్చల్లో ఈ విషయంలో శశి థరూర్‌కి స్పష్టత రాలేదని తెలుస్తోంది. తాను పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని.. వద్దు అనుకుంటే తనకు ప్రత్యామ్నాయం కూడా ఉందంటూ శశి థరూర్ రెండ్రోజుల క్రితం కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రధాని మోదీ అమెరికా పర్యటనను మెచ్చుకోవడంతో పాటు కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వాన్ని కొనియాడుతూ థరూర్ వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తాజా పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనన్న అంశం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.ఎంపీ శశి థరూర్ వరుసగా నాలుగు సార్లు కేరళలోని తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యంవహిస్తున్నారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కోసం పట్టుబడుతూ 2002 అక్టోబర్‌లో జరిగిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో శశి థరూర్ పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో మల్లికార్జున ఖర్గేపై పోటీ చేసి ఆయన ఓడిపోయారు. గాంధీ కుటుంబం మద్దతుతో ఆ ఎన్నికల్లో మల్లికార్జున ఖర్గే విజయం సాధించారు. నాటి ఎన్నికల్లో ఖర్గేకు 7,897 ఓట్లు దక్కగా.. శశి థరూర్ కేవలం 1,072 ఓట్లు సాధించారు.

# తమిళంలో మాట్లాడలేకపోతున్నా..క్షమించండి

**ఇంటర్నెట్ డెస్క్:** జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు- కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళం అని పేర్కొన్నారు. అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని ఆయన అక్కడి ప్రజలను కోరారు. అధికార డీఎంకే ప్రభుత్వంపై ఈ సందర్భంగా విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో దేశ వ్యతిరేక పార్టీ అయిన డీఎంకే ఓటమి పాలవుతుందని.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచిందని షా అన్నారు. అదే ఏడాది నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానిగా ఎన్నికయ్యారని.. చాలా ఏళ్ల తర్వాత అంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మహారాష్ట్ర, హరియాణా, దిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారని అన్నారు. కుటుంబ రాజకీయాలను, అవినీతిని అంతం చేస్తూ.. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రూ.కోట్లు కుమ్మరించినా హిందీని ఆమోదించం**

జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్వి భాషా సూత్రానికే కట్టుబడి



ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదే విషయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందిస్తూ...'తమిళ భాషకు, ప్రజలకు, రాష్ట్రానికి నష్టం కలిగించే చర్యలను అనుమతించేది లేదు' అని స్పష్టం చేశారు. దీనిపై తమిళనాడు నేతలకు, కేంద్రానికి మధ్య వాగ్యుద్ధం కొనసాగుతోన్న వేళ తమిళ భాషను కీర్తిస్తూ అమిత్ షా ప్రసంగించడం గమనార్హం.

తమిళనాడు సీఎంకు అమిత్ షా కౌంటర్..

కేంద్రం నిధుల కేటాయింపు విషయంలో అన్యాయంగా వ్యవహరిస్తోందన్న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపణలను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఈరోజు (ఫిబ్రవరి 26) తోసిపుచ్చారు. అంతేకాదు 2014 నుంచి 2024 వరకు మోదీ ప్రభుత్వం తమిళనాడుకు రూ.5,08,337 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. తమిళనాడు కోయంబత్తూరులో బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవం, తిరువన్నమలై, రామనాథపురంలో మరో రెండు జిల్లా కార్యాలయాల ఇ-ప్రారంభోత్సవంలో షా మాట్లాడిన క్రమంలో పేర్కొన్నారు.

కేంద్రం చేతిలో తమిళనాడు అన్యాయానికి గురైందని సీఎం ఎప్పుడు అంటుంటారని, కానీ అది నిజం కాదని అమిత్ షా స్పష్టం చేశారు. యూపీఏ, ఎన్డీఏ హయాంలో పంపిణీ చేసిన నిధులను పోల్చి చూసుకుంటే అసలు నిజమైన అన్యాయం, ఎవరు చేశారో తెలుస్తుందని షా వెల్లడించారు. 2025 ఏడాది ఢిల్లీలో విజయంతో ప్రారంభమైందని, 2026లో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వంతో ముగుస్తుందని అమిత్ షా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమిళనాడులో డీఎంకే జాతి వ్యతిరేక ప్రభుత్వాన్ని అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అందరూ సిద్ధం కావాలని అమిత్ షా సూచించారు. తమిళనాడులో ఏర్పాటు చేయబోయే ప్రభుత్వం కొత్త శకానికి నాంది పలుకుతుందని, ఇక్కడ బంధుప్రీతి దుకాణం మూసివేస్తామని, అవినీతి శాశ్వతంగా అంతమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందన్నారు. అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో కూడా మహిళలకు భద్రత లేదన్నారు. 700 రోజులు గడిచినా, వెంగైవాయల్ కేసులో నిందితులను అరెస్టు చేయలేదన్నారు. డీఎంకే నాయకులందరూ అవినీతి కేసుల్లో మాస్టర్స్ డిగ్రీ చేశారని ఎద్దేవా చేశారు అమిత్ షా. అంతేకాదు డీలిమిటేషన్‌పై స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా లబ్ధి పొందేందుకేనన్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ రెచ్చిపోయిన ఉగ్రవాదులు

**శ్రీనగర్ :** జమ్మూ కశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. రాజౌరీ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో ఆర్మీ జవాన్లను తీసుకు వెళ్తున్న ట్రక్‌ను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అయితే ఈ కాల్పుల్లో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. బుధవారం సుందర్‌బనీ సెక్టార్‌లో పాల్ గ్రామం వద్ద ఈ ఘటన చోటు చేసుకుందని వారు వివరించారు. అటవీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు ఈ కాల్పులు జరిపారని చెప్పారు. ఈ ప్రాంతం నుంచే జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడతారని ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. మరోవైపు భద్రతా దళాలు సైతం అదే సమయంలో ఉగ్రవాదులపైకి ఎదురు కాల్పులకు దిగాయన్నారు. ఈ కాల్పుల ఘటనపై ఆర్మీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. హుటాహుటిన భద్రత దళాలు రంగంలోకి దిగాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం గాలింపుతోపాటు తనిఖీ కార్యక్రమాన్ని ముమ్మరం చేసినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలోని పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో



రాష్ట్రపతి భవన్‌లో ప్రధానిగా మోదీతోపాటు ఆయన కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతోంది. అదే సమయంలో జమ్మూ కశ్మీర్‌లో రియాసీ జిల్లాలోని శివ్ ఖోడీ ఆలయాన్ని సందర్శించుకొని.. కాట్రాకు యాత్రికులతో వెళు_న్న బస్సుపై పోని ప్రాంతంలోని తెర్యాత్ గ్రామం వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల నుంచి తప్పించేందుకు డ్రైవర్.. బస్సు వేగాన్ని పెంచాడు. దీంతో ఆ బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో పదిమంది యాత్రికులు అక్కడికక్కడే మరణించగా.. మరో 33 ప్రయాణికులు గాయపడ్డారు. ఆ నాటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఎక్కడో అక్కడ ఉగ్రవాదులు కాల్పులకు తెగబడుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు మరణిస్తున్నారు. మరోవైపు గతేడాది జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అది కూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం ఈ ఎన్నికలు జరగడంతో.. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారు. దీంతో ఆ పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇంకోవైపు జమ్మూ కశ్మీర్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం ఏర్పాటైనా.. అడపాదడపా ఉగ్రవాదులు రెచ్చి పోతుండడం పట్ల ఆ రాష్ట్ర ప్రజలు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దోషులైన నేతలపై జీవిత కాల నిషేధం



**న్యూఢిల్లీ :** వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనదని, ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల అనర్హత సరిపోతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోదని, క్రిమినల్ కేసులు ఉన్న రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని కోరుతూ అశ్విని ఉపాధ్యాయ్ అనే న్యాయవాది పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్రం అభిప్రాయం కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఈరోజు సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జీవితకాల నిషేధం అత్యంత కఠిన చర్య అని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోతుందని అఫిడవిట్‌లో పేర్కొంది. క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాలం నిషేధం విధించాలా? ఆరేళ్ల నిషేధం విధించాలా? అనేది పార్లమెంటు పరిధిలోని అంశమని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. పార్లమెంటు ఇప్పటికే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆరేళ్ల నిషేధం విధించిందని సుప్రీంకోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తుది నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉంది.

## బెంగళూరు మహానగరంలో నీటికి కటకట...



భారతదేశ ఐటీ రాజధానిగా పేరుపొందిన బెంగళూరు మహానగరంలో మరోసారి నీటి ఎద్దడి పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేసవి సమీపిస్తున్న సమయంలో భూగర్భ జలాల మట్టం మరింత పడిపోవడం అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. గతంలోనూ బెంగళూరులో నీటికి కటకట ఏర్పడినా, ఈసారి వేసవి రాకముందే... నీటి కొరత పరిస్థితులు ఏర్పడ్డాయి. దాంతో, బెంగళూరు వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (బీడబ్ల్యూఎస్ఎస్ బీ) కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో కొత్తగా బోర్లు వేయడంపై నిషేధం విధించింది. పరిస్థితులను మరింతగా అంచనా వేసి, కొత్త బోర్లు తవ్వడంపై ఏడాది పాడవునా నియంత్రణ చేపడతామని బీడబ్ల్యూఎస్ఎస్ బీ వెల్లడించింది. తమ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఎవరైనా బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. భూగర్భ జలాల మట్టం పడిపోవడం బెంగళూరులో ఇది వరుసగా మూడో ఏడాది. బెంగళూరు నీటి ఎద్దడి పరిస్థితులపై అధ్యయనం చేసిన ఐఐఎస్సీ సైంటిస్టులు కూడా రెడ్ అలర్ట్ జారీ చేశారు. కొత్త బోర్లు తవ్వుకుంటామంటూ ఇటీవల లెక్కకు మిక్కిలిగా దరఖాస్తులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఐఐఎస్సీ శాస్త్రవేత్తల సిఫారసులను పరిగణనలోకి తీసుకుని వాటర్ బోర్డు నిషేధం నిర్ణయం తీసుకుంది.

## మోదీ-జిన్‌పింగ్ కజాన్ భేటీ తర్వాతే

## ఇరు దేశాల సంబంధాలు మెరుగు



ఇంటర్నెట్ డెస్క్: కజాన్‌లో గతేడాది భారత ప్రధాని మోదీ - చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య భేటీ జరిగిన తర్వాతే ఇరు దేశాల సంబంధాలు కొంత మెరుగయ్యాయి. ఈ విషయాన్ని చైనా దౌత్యవేత్త షు ఫిహాంగ్ ధ్రువీకరించారు. వాస్తవానికి ఇరు దేశాధినేతల భేటీ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బీజింగ్‌లో పర్యటనతో ఇరు దేశాలు పలు అంశాలపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడిందన్నారు. తాజాగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, చైనా మంత్రి వాంగ్‌యి మధ్య భేటీ అనంతరం ఫిహాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. జీ20 సహా ఇతర కీలక వేదికలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. "అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ కజాన్‌లో భేటీ తర్వాత నుంచి నాటి నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి. వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి. చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం" అని 3వ ఇండో-చైనా యూత్ డైలాగ్ వద్ద ఫిహాంగ్ ఓ ఆంగ్ల వార్తా పత్రిక వద్ద వ్యాఖ్యానించారు. మోదీ, జిన్‌పింగ్ 2024 బ్రిక్స్ సదస్సు సందర్భంగా కొద్దిసేపు భేటీ అయ్యారు. ఇరు దేశాలు తూర్పు లద్ధాఖ్‌లో ఉద్రిక్తతలు చల్లార్చుకొని బలగాలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. తాజాగా జైశంకర్, వాంగ్‌యీ భేటీలో కూడా పరస్పర విశ్వాసం పెంపొందించుకొనే చర్యలు చేపట్టాలని, సంయుక్తంగా సరిహద్దుల్లో శాంతిని కాపాడాలని నిర్ణయించారు. మరోవైపు, ఈ ఏడాది చివర్లో చైనా షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) చైనా ఆతిథ్యం ఇవ్వనుంది. దీనిలో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యూరేషియన్ బ్లాక్‌లో భారత్ పాత్రను ఫిహాంగ్ ప్రశంసించారు. న్యూదిల్లీతో కలిసి పనిచేయడానికి బీజింగ్ సిద్ధంగా ఉందన్నారు.

# తెలంగాణకు అండగా నిలవండి

-మొదటిపేజీ తరువాయి

సీఎం కోరారు. తెలంగాణకు చెందిన 5 కీలక అంశాలు, ప్రాజెక్టులపై ప్రధాని మోడీ, సీఎం రేవంత్ ల మధ్య ఈ చర్చ జరిగింది. అందులో ఒకటి తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.24,000 కోట్ల వ్యయమయ్యే హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టు కాగా, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌లు చర్చలో ఇతర ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయాలని, మూసి పునర్జీవ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని, రీజినల్ రింగ్ రైల్, డ్రైపోర్టు మంజూరు చేయండని, సెమీ కండక్టర్ మిషన్ కు అనుమతించాలని కోరారు. ఈ అంశాలపై ప్రధానంగా ప్రధానితో చర్చించిన రేవంత్ రెడ్డి.. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేస్తే బాగుంటుందని మోడీ అభిప్రాయపడినట్లు చెప్పారు. మోదీ ఈ ప్రాజెక్టు విషయంలో సానుకూలంగా ఉన్నారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు బీజేపీ తెలంగాణ నేతల్ని ఇరుకున పెట్టేస్తున్నాయి.



### నిధులు సాధించాల్సిన బాధ్యత వారిదే.. సీఎం..

ఒకవైపు బీఆర్ఎస్ నేతలు పూర్తిగా మూసి ప్రాజెక్టుని వ్యతిరేకిస్తుంటే.. మరోవైపు తెలంగాణ బీజేపి కీలక నేతలు సైతం బీఆర్ఎస్ తో గొంతు కలిపి మాట్లాడుతున్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మూసి పునర్జీవ ప్రాజెక్టుకు విరుద్ధంగా.. మూసి పరివాహక ప్రాంతంలో బస్తీ నిద్ర కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు పెద్ద స్కాం అనేసారు. ఈ ప్రాజెక్టును రేవంత్ సర్కార్ ఏటీఎంగా మార్చుకుందని కూడా విమర్శించారు. తెలంగాణ బీజేపి నేతల స్టాండ్ ఇలా ఉంటే.. అందుకు విరుద్ధంగా ప్రధాని మోడీని తాను ఒప్పించినట్లుగా రేవంత్ వ్యాఖ్యానించడం సంచలనంగా మారుతుంది. సాక్షాత్తు ప్రధాని మోడీనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు కనుక.. ఇక విమర్శలు చేయడం మాని మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుతో సహా.. ఈ 5 కీలక ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు సాధించాల్సిన బాధ్యత.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌దే అంటూ రేవంత్ సవాల్ విసిరారు.

మరో వైపు.. ప్రధాని మోడీని కలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టులతో చేసిన చిట్‌చాట్ సంచలనంగా మారుతుంది. ఈ చిట్ చాట్ లో కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. దుబాయ్‌లో మృతిచెందిన సినీ నిర్మాత కేదార్..కేటీఆర్‌కు సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి అన్నారు రేవంత్ రెడ్డి. కాళేశ్వరంపై న్యాయస్థానంలో పోరాడుతున్న రామలింగమూర్తి, కాలేశ్వరం కేసు వాదించిన న్యాయవాది సంజీవరెడ్డి, ఇప్పుడు కేటీఆర్ బిజినెస్ పార్ట్‌నర్ కేదార్.. ఈ ముగ్గురివీ అనుమానాస్పద మరణాలే అన్నారు రేవంత్ రెడ్డి. కేదార్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అత్యంత సన్నిహితులనీ, %ూాదీజ% టన్నెల్ ఘటనకు బీఆర్ఎస్ వైఫల్యమే కారణమనీ ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యంతోనే ప్రమాదం చోటు చేసుకుందన్నారు. కాళేశ్వరం వలె %ూాదీజ%లో లక్షల కోట్లు రావని నిర్లక్ష్యం చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణల కేసుల్లో ఈడీ దర్యాప్తు జరగాలనీ, కానీ ఈడీ ఎందుకు వెనకడుగు వేస్తోంది అని ప్రశ్నించారు.

### సీఎం నోట.. షాకింగ్ మాట..

ఇటీవలి కాలంలో వరుసగా చోటు చేసుకుంటున్న మరణాలు అంశాలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ అనుమానాస్పదంగా మృతి చెందితే.. కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. విచారణ కోరతారా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న న్యాయవాది సంజీవ్ రెడ్డి, కేసు వేసిన లింగమూర్తి మరణాలపై కేసీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదని సీఎం ప్రశ్నించారు. త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోందన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు వస్తే తాము విచారణ చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేదార్ మృతదేహం ఇండియాకు రానుందన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే దుబాయ్‌లోనే ఉన్నారని.. అతను ఎవరు అని ప్రశ్నించారు సీఎం. ఇదే సమయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో 11 సంస్థలు పని చేస్తున్నాయని సీఎం చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎస్ఎల్‌బీసీని వందశాతతం పూర్తి చేసి తీరుతామన్నారు. కమీషన్లు రావనే ఉద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పనులను కేసీఆర్ పక్కన పెట్టేశారని సీఎం ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు. ప్రాజెక్టు పెరిగిన అంచనాలతో కలిపి రూ. 5,000 కోట్ల లోపే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. ఇది పూర్తయితే.. మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని సీఎం వివరించారు.

### బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతే..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై స్పందించిన సీఎం.. ఉప ఎన్నికలు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. 2014 నుంచి 2024 వరకు ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడూ ఉందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎక్కడుందని ప్రశ్నించారు. పోటీలో లేని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సెటైర్లు వేశారు. అధ్యక్షుడు ఎవరైనా బీజేపీతోనే తమకు పోటీ అని రేవంత్ పేర్కొన్నారు. బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేస్తోందని ఆరోపించారు. ఫోన్ టాపింగ్ అంశంలో విదేశాలలో ఉన్న వారిని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న సీఎం.. ఈ విషయంలో కేంద్ర మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. విదేశాల్లో ఉన్న వాళ్లను ఎవరు తీసుకొస్తారో తెలియకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెట్రోను కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురాకుండా అడ్డుకున్నదే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డే అని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను ప్రధానికి ఇచ్చిన ఐదు విజ్ఞప్తులను సాధించుకొని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ మీద ఉందన్నారు సీఎం. తన వంతుగా చేయాల్సింది తాను చేశానని.. అవన్నీ తీసుకొచ్చి క్రెడిట్ వాళ్ల సొంతం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇది చేస్తే.. బహిరంగ సభ ఏర్పాటు చేసి వారికి సన్మానం కూడా చేస్తానని సీఎం ప్రకటించారు. కేంద్రానికి రాష్ట్రం నుంచి పన్నులు ఎంత కడుతున్నామో అంతే స్థాయిలో రాష్ట్రాలకు వాటా రావాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు మెట్రో తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ, నాటి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి అని గుర్తు చేశారు సీఎం. ఫోన్ ట్యాపింగ్ కేసు హైకోర్టు మానిటరింగ్ చేస్తోందన్నారు. సీబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని బీజేపీ ఆలోచిస్తోందని ఆరోపించారు సీఎం. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారాయన. రాత్రికి రాత్రి తాము ఎవరినీ అరెస్ట్ చేయమని.. అది తమ విధానం కూడా కాదన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ విచారణ జరుగుతోందన్నారు సీఎం. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించామన్న సీఎం రేవంత్.. తాము చేస్తున్న పనులకు ప్రచారం కల్పించుకోవడం లేదన్నారు. ఇక తన కేబినెట్‌లోని మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వారందరూ అనుభవజ్ఞులేనని పేర్కొన్నారు. వారి వారి శాఖలో సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో తన పాలన అద్భుతంగా ఉందన్నారు. ఎవరి ఫోన్లలో వారు ధైర్యంగా మాట్లాడుకునే స్వేచ్ఛ తాను కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు.

“ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో



నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు ‘ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ నుంచి 2014 తర్వాత ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం ‘బల్క్ డ్రగ్ క్యాపిటల్’, ‘వ్యాక్సిన్ క్యాపిటల్’గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ ‘వసుధైవ కుటుంబకం’ భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోంది” అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. “భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేందుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ‘మెడ్‌టెక్ మిత్ర’ వంటి వేదికలు.. ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భాగస్వామ్యపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి. మనమంతా కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుదాం” అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

-మొదటిపేజీ తరువాయి



తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. “జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం” అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. “1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ) కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి” అని కేటీఆర్ వివరించారు. “దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం” అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. “తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి” అని కేటీఆర్ సూచించారు.

## వారి క్షేమం కోసం మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు



**నాగర్‌కర్నూలు :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. గత మూడు రోజులుగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దోమలపెంటలోనే ఉండి మరీ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈరోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా టన్నెల్ చిక్కుకున్న వారి క్షేమం కోసం మంత్రి శ్రీశైలం వెళ్లారు. నేటి (బుధవారం ) ఉదయం దోమలపెంట నుంచి శ్రీశైలం మహాపుణ్యక్షేత్రానికి వెళ్లారు సీఎం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది సురక్షితంగా తిరిగిరావాలని శ్రీశైలంలో ప్రత్యేక పూజలు చేయించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకొని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థన చేశారు. లక్షలాది మంది రైతులు, ఫ్లోరైడ్ భాదితుల జీవితాలను మార్చే టన్నెల్ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రాజెక్ట్ పనులు కొనసాగాలని ఆ దేవదేవుణ్ణి మొక్కినట్లు దర్శనానంతరం మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. కాగా.. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. గత మూడు రోజులుగా టన్నెల్లో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ 14వ కి.మీ మైలురాయి వద్ద సుమారు మూడు కిలోమీటర్ల మేర పై కప్పు కుప్పకూలింది. ప్రమాద సమయంలో టన్నెల్‌లో దాదాపు 50 మంది కార్మికులు పనులు చేస్తున్నారు. అయితే 42 మంది సురక్షితంగా బయటపడగా.. ఎనిమిది మాత్రం గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు సహాయక సిబ్బంది. వారిని రక్షించేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ, హైడ్రా, సింగరేణి రెస్క్యూటీమ్‌లు సహాయక చర్యలు చేపట్టారు.అత్యాధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి మరీ సహాయక చర్యలు చేపడుతున్నారు. అయితే బురద, నీరు సహాయక చర్యలకు అడ్డుతగులుతున్న పరిస్థితి. అయితే మూడు రోజులు అవుతున్నప్పటికీ ఎనిమిది మంది ఆచూకీ లభించకపోవడంపై సర్వత్రా ఆందోళన నెలకొంది. టన్నెల్ ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ప్రమాద స్థలానికి వెళ్లాల్సిందిగా ఆదేశించడంతో జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుటాహుటిన హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం దురదృష్టకరమని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. టన్నెల్‌లో గల్లంతైన వారంతా పంజాబ్, జమ్మూ, యూపీ, జార?ండ్‌కు చెందిన వారుగా అధికారులు తెలిపారు. గుర్‌జీత్ సింగ్(పంజాబ్), సన్నీత్‌సింగ్ (జమ్ముకశ్మీర్), శ్రీనివాసులు (యూపీ), మనోజ్ రూబెన (యూపీ), సందీప్ (ఝార?ండ్), సంతోష్ (ఝార?ండ్), జట్కా హీరాన్ (ఝార?ండ్)లు గల్లంతు అయినట్లు అధికారులు గుర్తించారు.

## వారు బతికున్నారన్న నమ్మకంతోనే రెస్క్యూ చేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వాటర్‌ను బయటకు పంపే క్రమంలో నిన్న(మంగళవారం) రెస్క్యూ కాస్త ఆలస్యమైందన్నారు. రెస్క్యూలో పాల్గొన్న వారు రిస్క్‌లో పడకూడదన్న నిర్ణయంతో ముందుకు వెళ్తున్నామని ఉత్తమ్ వివరించారు. “మరో రెండురోజుల్లో ఆచూకీ తెలుసుకుంటాం. వారు బతికున్నారన్న నమ్మకంతోనే రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేశాం. టన్నెల్‌లో బురద పేరుకుపోయింది. 15 నుంచి 20 మీటర్ల వరకు బురద నీటితో కూరుకుపోయింది. అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారు. దీన్ని రాజకీయ కోణంలో చూడకూడదు. ఒక మానవీయ కోణంపై విపక్షాలు దిగజారి మాట్లాడుతున్నాయి. దేశంలోని అన్ని బెస్ట్ రెస్క్యూ టీములను రప్పించాం” అని ఉత్తమ్ తెలిపారు. కాగా, గల్లంతైన 8 మంది కార్మికులు, ఉద్యోగుల క్షేమంపై ఆశలు ఆవిరవుతున్నాయి. నిన్న కూడా(మంగళవారం) సొరంగంలోకి వెళ్లిన ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్లతో కూడిన రెస్క్యూ బృందం ఎట్టకేలకు సొరంగం చివరివరకు చేరుకుని ప్రమాద స్థలంలో విస్తృతంగా గాలించింది. పైకప్పు కూలడంతో పెద్ద మొత్తంలో కిందపడిన బండ రాళ్లు, కంకరతో నిండిపోయిన ఆ ప్రాంతంలో ఎక్కడా కార్మికుల ఉనికి కనిపించలేదు. ఈ బృందం పూర్తిగా ప్రమాద స్థలానికి చేరుకుని లోపలి నుంచి ల్యాండ్‌లైన్ ఫోన్ ద్వారా బయటకి ఈ సమాచారం అందించగానే కార్మికుల క్షేమంపై అధికారులందరూ దాదాపుగా ఆశలు వదులుకున్నారు. టన్నుల కొద్దీ బండరాళ్లు, కంకర, మట్టి, యంత్రాల తుక్కు కిందే కార్మికులు నలిగిపోయి ఉంటారనే అనుమానాలు మరింతగా బలపడ్డాయి.

## ఉపాధి కూలీలకు పండగ లాంటి వార్త చెప్పిన తెలంగాణ సర్కార్




**హైదరాబాద్ :** మహాశివరాత్రి పర్వదినాన తెలంగాణలో ఉపాధి కూలీలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

# సంపాదకీయం

## భూతాపం.. మానవాళికి పెనుశాపం

ప్రజలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలకు, వాతావరణ మార్పులకు శిలాజ ఇంధనాల వినియోగమే చాలా వరకు కారణం. సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో క్లీన్ ఎనర్జీని ఉపయోగించడమే పర్యావరణ సంబంధిత సమస్యలకు విరుగుడు. వాతావరణ మార్పులపై ప్రపంచ దేశాలు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నాయని చెప్పడానికి శిలాజ ఇంధనాల వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించకపోవడమే ఒక ఉదాహరణ. అడవులను నరికివేయడం, పచ్చదనం పెంచడానికి సరైన ప్రణాళికలు రూపొందించి ఆచరించకపోవడం, పట్టణీకరణపై మక్కువ, చూపడం, వాయు కాలుష్యం పెరగడం వంటి ఎన్నో కారణాలు భవిష్యత్‌లో సంభవించబోయే విపత్కర పరిణామాలను సూచిస్తున్నాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు మూలం శిలాజ ఇంధనాల వాడకం. సౌరశక్తి వాడకంపై దృష్టి సారించకుండా శిలాజ ఇంధనాల వినియోగం అధికం చేయాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వితండవాదం పర్యావరణానికి పెద్దదెబ్బ. ఇప్పుడిప్పుడే 'క్లీన్ ఎనర్జీ'పై దృష్టి సారిస్తున్న ప్రపంచానికి ట్రంప్ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. ట్రంప్ బాధ్యతారాహిత్యానికి ప్రపంచం మూల్యం చెల్లించుకోకతప్పదు. పెరుగుతున్న భూ ఉష్ణోగ్రతలను 2 డిగ్రీల సెల్సియన్ దిగువ స్థాయికి తగ్గించడం, సగటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కి పరిమితి చేయాలన్న ఆలోచనతో పారిస్ ఒప్పందం కుదిరింది. ఐక్యరాజ్య సమితిలోని మెజారిటీ సభ్యదేశాలు వాతావరణ మార్పులపై ఆందోళన చెంది, గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆమోదించిన ఒప్పందాన్ని అంగీకరించడం జరిగింది. పారిస్ ఒప్పందం 2016 వ సంవత్సరం నుండి అమల్లోకి వచ్చింది. గతంలో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలో ఉన్నప్పుడు పారిస్ ఒప్పందం నుండి వైదొలగడం జరిగింది. జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న కాలంలో అమెరికా తిరిగి పారిస్ ఒప్పందంలో చేరింది. ట్రంప్ ఈ సంవత్సరం అధికారంలోకి వచ్చాక తిరిగి పాత పాటే పాడుతూ పారిస్ ఒప్పందం నుండి తప్పుకున్నారు. తమ దేశ అవసరాలకు ఖనిజ ఇంధనాన్ని వాడుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచానికి దశాదిశా నిర్దేశం చేయవలసిన అమెరికా తన తొందరపాటు నిర్ణయాలతో ప్రపంచాన్ని సాంప్రదాయేతర ఇంధనాల వనరుల వాడకం నుంచి శిలాజ ఇంధనాల వాడకంపై తిరిగి దృష్టి సారించేలా నిర్ణయాలు తీసుకోవడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. ఇప్పటికే మన చుట్టూ ఉన్న వాతావరణం పరిమితికి మించిన హానికరమైన వాయువులతో నిండిపోయింది. ప్రజలు వాయు కాలుష్యంతో, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నారు. శిలాజ ఇంధనాల వాడకం అతి ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తున్నది. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు మొదలైనవి శిలాజ ఇంధనాలు. భారత దేశంలో బొగ్గు తర్వాత ప్రధాన ఇంధన వనరు పెట్రోలియం. పెట్రోలియం అనే పదం పెట్రా, ఓలియం అనే లాటిన్ పదాల నుండి ఏర్పడింది. పెట్రోలియం అనగా రాతి నూనె అని అర్థం. శిలాజ ఇంధనాలు చెట్లు, జంతువుల అవశేషాల నుండి ఏర్పడతాయి. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు వంటి శిలాజ ఇంధనాలను వినియోగించిన తర్వాత తిరిగి భర్తీ కావడానికి లక్షల సంవత్సరాల కాలం పట్టవచ్చు. ఇవి తరిగేపోయే శక్తి వనరులు. చైనా శిలాజ ఇంధనాల వినియోగంలో ప్రపంచంలోనే అత్యధిక శాతం వాటా కలిగి ఉంది.అమెరికా కూడా చైనాతో సమానంగా ఫోసిల్ ఫ్యూయల్ వినియోగిస్తున్నది. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానం లో ఉంది. కాలుష్యకారకంగా భావిస్తున్న చమురు వినియోగంలో భారత్ చైనా స్థానాన్ని అధిగమించబోతుందనే అంచనాలున్నాయి. బొగ్గు వినియోగంలో భారత్ ఇప్పటికే యూరప్, ఉత్తర అమెరికా దేశాలను అధిగమించింది. భారత దేశం గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించాలని నిర్ణయించినా దీనికి తగ్గ కార్యాచరణ పూర్తి స్థాయిలో ఆచరణకు నోచుకోలేదు. ప్రపంచ ఇంధన వినియోగంలో 80 % పైగా చమురు, బొగ్గు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. చైనా, అమెరికా, భారత్‌ల తర్వాత శిలాజ ఇంధనాల వినియోగంలో రష్యా, జపాన్, ఇరాన్, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, ఇండోనేషియా, కెనడా, యుకెలు పోటాపోటీగా ముందుకు సాగుతున్నాయి. పెరుగుతున్న పారిశ్రామీకరణ, అర్బనైజేషన్, వ్యవసాయ రంగంలో విస్తరిస్తున్న రసాయనిక మందుల వాడకం, వ్యవసాయ వ్యర్థాల దహనం వలన వాయు కాలుష్యం విపరీతంగా పెరిగి పోతున్నది.కార్బన్ డయాక్సైడ్,మిథేన్,నైట్రస్ ఆక్సైడ్ వంటి వాయువులను గ్రీన్ హౌస్ వాయువులంటారు. ఈ వాయువుల వలన భూవాతావరణం వేడెక్కి అనేక సమస్యలకు కారణమవుతున్న మాట సత్యదూరం కాదు. అధిక ఉష్ణోగ్రతలకు కారణమవుతూ, వాతావరణం ఆకస్మిక మార్పులకు లోనుకావడం వంటి పరిణామాలను గుర్తించాలి. పెరిగిపోతున్న గ్రీన్ హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించి, గ్లోబల్ వార్మింగ్ విషయంలో ప్రపంచ దేశాలు దృష్టి సారించాలి.సహజ ఇంధన వనరుల స్థానంలో చౌకగా లభించే ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాలి. శిలాజ ఇంధన వనరుల లభ్యత ఆందోళన కరమైన స్థితికి చేరుకుంటున్న నేపథ్యంలో భవిష్య పరిణామాలను ఆకళింపు చేసుకుని సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకాన్ని పెంచాలి. పైగా ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఇంధనాల వలన ప్రపంచంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నది. బొగ్గు వలన అధికంగా కాలుష్యం వెలువడుతున్నది. అమెరికా విద్యుత్ ఉత్పత్తిలో 44 శాతం బొగ్గును వినియోగిస్తున్నారు. బొగ్గు వలన కర్బన ఉద్గారాలు అధికం మొత్తంలో విడుదల కాబడి, గ్లోబర్ వార్మింగ్ పెరుగుదలకు కారణం కావడం ఆందోళనకరం. విచ్చలవిడిగా ఇంధన వనరులను ఉపయోగిస్తూ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్నామని భ్రమించినవారికి తరిగిపోతున్న ఇంధన వనరులను చూసి, భవిష్యత్ అవసరాలపై ఆందోళన అవసరం లేదా? ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడిప్పుడే సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకంపై అవగాహన పెరుగుతున్నది. దశాబ్దకాలం ముందు ప్రపంచం మేల్కొన్ని ఉంటే ప్రస్తుతం నెలకొంటున్న అవాంఛనీయ పరిణామాలకు ఆస్కారం ఉండేది కాదు. పర్యావరణ సంబంధిత సమస్యలే కాకుండా తరిగిపోతున్న సాంప్రదాయ ఇంధన నిక్షేపాలను కాపాడుకుని ఉండేవారం.

# బిసిల చాంపియన్ శివశంకర్



తామే వెనకబడిన తరగతుల వారికి నాయకులమని, తోటి వారి అభ్యున్నతే తమ ఏకైక లక్ష్యమని చాలా మంది వకాలతా పుచ్చుకుని, ఎన్నికల్లో, లేదా పదవులు పొందడంలో బిసి కార్డులను ఉపయోగించుకుని, తీరా పదవులు పొందాక, లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణం. కానీ అలాకాక తాము పొందిన పదవుల ద్వారా బిసిల అభివృద్ధికి పాటుపడిన వారు బహు అరుదుగా కనిపిస్తారు. అలా బీసీల అభివృద్ధికి తోడ్పడిన వాళ్లలో పుంజాల శివ శంకర్ గారు మొదటి వరుసలో ఉంటారు.కింది స్థాయి నుంచి ఎదిగి నాయకులూ అయ్యే వారు చాల మంది ఉంటారు, కాని ఒక బలహీన వర్గాల కుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయలను ఒక దశాబ్దం పాటు శాసించే స్థాయికి ఎదగటం, అది కూడా ఇందిరా గాంధీ లాంటి శక్తిశాలికి కుడి భుజంలాగా ఉండటం, ఇందిర, రాజీవ్ అధికార నివాసాలకు పక్కనే ఎప్పటికీ ఇల్లు ఉండటం ఒక్క శివశంకర్ కే సాధ్యమైంది. బలహీన వర్గాల నాయకుడిగా పేరున్న శివశంకర్ తెలంగాణ మూన్నూరు కాపు కులానికి చెందిన నాయకుడు. 1929, ఆగస్టు 10న హైదరాబాద్ సమీపంలో ని మామిడి పల్లిలో ఆయన జన్మించారు. శివశంకర్ మెట్రిక్యులేషన్ వరకు హైదరాబాద్ లో చదివి ఆ తర్వాత చదువుకు ఇంట్లో ఇబ్బందులు ఏర్పడడముతో తన అన్నతో కలిసి పంజాబ్ కు వెళ్లి, కూలి పనులు చేస్తూ కొన్ని సందర్భాలలో తిండిలేక మజ్జిగ తాగుతూ, పల్లీలు తింటూ చదువుకుంటూ అమృత్ సర్ హిందూ కాలేజీ నుండి బీ.ఏ.పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు. న్యాయ శాస్త్రాల్లో, ఇంగ్లీష్ భాషలో మంచి పట్టుగల శివశంకర్ హైదరాబాద్ లో న్యాయ వాదిగా ప్రాక్టీసును ప్రారంభించి పేదల బడుగు బలహీన వర్గాల కేసులను ఉచితంగా కోర్టులలో వాదించేవారు. మంచి సమర్థుడైన న్యాయవాదిగా పేరు తెచ్చుకొని సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యదర్శిగా, 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 1972లో ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఆ తర్వాత అనంతరామన్ కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తూ బీసీ కులాలకు 30% రిజర్వేషన్లు ప్రతిపాదించింది. దీనిపై ఏపీ హైకోర్టులో 110 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి, అప్పుడు బీసీలకు 30% రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు తీర్పునివ్వగా... నాటి జేఏసి తరపున శివశంకర్ సొంత ఖర్చుతో 18 నెలలు ఢిల్లీలో ఉండి సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్లను గెలిపించుకొని తిరిగి వచ్చారు. 1974 నాటికి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ జడ్జిస్థాయికి ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ లోని న్యాయ వ్యవస్థలో ఒకే కులానికి చెందినవారు ఆధిపత్యం వహిస్తూ సీనియారిటి ప్యానల్ లో మిగతా వారిని పరిగణన లోకి తీసుకోక పోవడం గమనించి తను ప్రభుత్వ న్యాయమూర్తి పరిధిలో పేదల బడుగు బలహీన వర్గాల తరపున పోరాటం చేయలేక పోతున్నానని ఏకంగా ఉద్యోగానికి రాజీనామా చేశారు. చదువు కోవడమంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడము సమాజాన్ని పట్టించు కోకుండా వ్యక్తిగత ఎదుగుదలే ముఖ్యంగా భావించే నేటి తరానికి సమాజం కోసం హై కోర్ట్ జడ్జి స్థాయి ఉద్యోగాన్ని వదులుకోవడము ఆయన చిత్తశుద్ధికి, త్యాగ నిరతికి నిదర్శనం. హై కోర్టు జడ్జిగా రాజీనామా చేసి హైకోర్టు, సుప్రీం కోర్టులల్లో న్యాయ వాదిగా ప్రాక్టీసు చేస్తూ అన్ని వర్గాలకి సామాజిక న్యాయం విషయములో అధ్యయనం చేస్తుండే వారు. ఆయన మొదటి సారి గా 1977 లో ఇందిరాగాంధీని కలుసుకున్నా తమ అపార న్యాయ విజ్ఞానంతో ఆమె మనసు చూరగొనడమే కాకుండా అతితక్కువ కాలంలో ఆమెకు అత్యంత సన్నిహితుడయ్యారు. 1974-75లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. 1977 లో ఎమర్జీన్సీ తర్వాత ఆయన ఇందిగా గాంధీకి న్యాయవాదిగా కూడా ఉన్నారు. 1979లో సికిందరాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ నియోజకవర్గం నుంచి 1980 లో రెండో సారి ఎన్నికయ్యారు. 1981లో ఇందిరాగాంది మంత్రివర్గంలో చాలా కీలకమయిన నాయకుడిగా ఉన్నారు. 1985లో శివశంకర్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1993 దాకా రాజ్యసభలోనే కొనసాగారు. ఈ మద్యలో ఆయన విదేశీ వ్యవహారాల శాఖ, మానవ వనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. కొద్ది రోజులు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. 1988-89 లో రాజ్యసభ కాంగ్రెస్ పక్ష నాయకుడి గా ఉన్నారు. తర్వాత సిక్కిం, కేరళ వర్నర్ గా నియమితులయ్యారు. 1998లో తెనాలి నుంచి లోక్ సభ కు పోటీచేసి గెలుపొందారు. ప్రధాని నివాసానికి దగ్గరలో 5, సఫ్దర్ జంగ్ లేన్ బంగళాను ఆయన కేటాయించారు. ఇంధన శాఖను నిర్వహించిన సమయంలో, రాజకీయ జోక్యం లేకుండా, పెట్రోలు బంకులు, గ్యాస్ ఏజెన్సీల కేటాయింపులను క్రమబద్ధీ కరించారు. మానవ వనరుల శాఖ మంత్రిగా కేంద్రీయ విద్యాలయాల విస్తరణకు కృషి చేశారు. ఇందిరాగాంధి మరణానంతరం రాజీవ్ గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించిన శివశంకర్ మెదక్ (గతములో ఇందిరాగాంధి గెలిచిన స్థానం) నుండి లోక్ సభకు పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడముతో 1985 నుండి 1993 వరకు గుజరాత్ నుండి రాజ్యసభకు ఎన్నికై కేంద్ర వాణిజ్య శాఖామంత్రిగా 1985 లో ,1986 లో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖనూ నిర్వహించారు. ఏ సభలో సభ్యత్వం లేని రోజులలో కూడా ఆయనకు ప్రధాని నివాసంతో విడదీయని సంబంధాలు ఉండేవి. అందుకే సఫ్దర్ జంగ్ లేన్ నివాసం చాలాకాలం కొనసాగింది. ఇందిర, రాజీవ్ కాలంలో అన్ని కీలకమయిన పార్టీ, ప్రభుత్వ నిర్ణయాలలో ఆయన పాత్ర వుండేది. రాజీవ్ హాయంలో చాలా కీలకమయిన నిర్ణయాలెన్నో తీసుకున్నా సరే ఆయన పనితీరు ఎపుడూ వివాదాస్పదం కాలేదు. ఆయన కూడా ఎపుడూ వార్తలక్కే ప్రయత్నం చేయలేదు. రాజీవ్ దూతగా ఆయన నేపాల్, బంగ్లాదేశ్ లను సందర్శించి ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పడంలో ప్రధానికి బాగా సహకరించే వారని ఆయన మిత్రులు చెబుతారు. పంజాబ్ ఒప్పందంలో కూడా శివశంకర్ కీలక ప్రాత పోషించారని చెబుతారు. కాంగ్రెస్ లో సరైన గుర్తింపు లేక, స్వార్థ రాజకీయాలకు తట్టుకోలేక 2004 లో ఆయన కాంగ్రెస్ ను వదిలేశారు. 2017 ఫిబ్రవరి 27న ఆయన మరణించారు. శివశంకర్ జీవితాంతం అంబేద్కర్ , ఫూలే ఆదర్శంగా, ఆ మహా నాయకుల కాన్సెప్ట్ మీద పని చేశారు. జ్యుడీషియల్ తో సహ అన్నీ రంగాల్లో దళితులకు ప్రాతినిధ్యం ఉండాలని శివశంకర్ కోరుకునే వారు.ఇందిరా గాంధీ పక్షాన కేసులను వాదించి, ఆమెకు అత్యంత సన్నిహితులుగా ఉండేవారు. రాజీవ్ గాంధీ హాయంలో ప్రభుత్వంలో ప్రధాని తర్వాత చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి శివశంకరే. నేడు, పి శివ శంకర్ ప్రధానమంత్రి తర్వాత దేశములో అత్యంత శక్తివంతమ్మెన వ్యక్తి" 1986 నాటికి ఇండియా టుడే పత్రిక రాసిన కథనాని బట్టి శివశంకర్ పలుకుబడి ఏ పాటిదో చెప్పకనే చెపుతుంది.

# ఊబకాయంపై అవగాహన ఆవశ్యకత



దేశంలో ఊబకాయం తీవ్ర సమస్యగా మారుతోందని, దీన్ని అధిగమించడానికి చర్యలు చేపట్టాలని ఆదివారం జరిగిన మన్‌కీ బాత్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం శుభపరిణామం. ఈ మేరకు ఊబకాయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 10 మంది ప్రముఖులను కూడా నామినేట్ చేశారు. వీరిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు ఉన్నారు. ఈ ఉద్యమం మరింత విస్తరించేలా వీరంతా ఒక్కొక్కరు 10 మంది చొప్పున వ్యక్తులను నామినేట్ చేయవలసి ఉంటుంది. 2022లో ప్రపంచ ఆరోగ్యసంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలకు దారి తీసే ఊబకాయాన్ని అధిగమించడం మనందరి బాధ్యతగా ప్రధాని మోడీ గుర్తు చేశారు. తినే ఆహారంలో వంటనూనె వాడకాన్ని కనీసం పది శాతం మేరకు తగ్గించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో ఉత్తరాఖండ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ ఊబకాయం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఫిజికల్ యాక్టివిటీని ప్రోత్సహించే విధంగా ఫిట్ ఇండియా ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటూ అందుకు తగ్గట్టు వ్యాయామం చేయాలని సూచించారు. అన్నింటికన్నా ముఖ్యం నూనెల వినియోగాన్ని 10% వరకు తగ్గించుకోవాలని ప్రత్యేకంగా సూచించడం గమనార్హం. లాన్సెట్ నివేదిక ప్రకారం దేశంలోని పట్టణాల జనాభాలో దాదాపు 70% మంది అత్యధిక శరీర బరువుతో బాధపడుతున్నారు. ఊబకాయం బాధితులు ఎక్కువగా ఉన్న దేశాల్లో అమెరికా, చైనా తరువాత స్థానం భారత్‌దే. దాదాపు 8 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. వీరిలో మహిళలు 4.4 కోట్ల మంది ఉండగా, పురుషులు 2.6 కోట్ల మంది ఉన్నారు. చాలా మంది మహిళలు ఇంటిపనుల కారణంగా తమ ఆహారం గురించి, ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదు. దీంతో వాళ్లు ఊబకాయం బారినపడుతున్నారు. ఇది క్రమంగా మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక రోగాలకు దారి తీస్తోంది. లాన్సెట్ నివేదిక ప్రకారం 1990లో 0.4 మిలియన్లతో పోలిస్తే 2022లో భారత దేశంలో 5 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో ఊబకాయం దాదాపు 12.5 మిలియన్ల వరకు పెరిగిందని వెల్లడైంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్)లో దేశం లోని 33 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఐదేళ్ల లోపు పిల్లల్లో ఊబకాయం సమస్య తీవ్రంగా ఉందని తేలింది. మహారాష్ట్ర, గుజరాత్, త్రిపుర, లక్షద్వీప్, జమ్మూకశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, బెంగాల్, ఆంధ్రప్రదేశ్, లద్దాఖ్‌లో ఐదేళ్ల లోపు పిల్లల్లో అధిక బరువు ఉన్నవారి సంఖ్య పెరిగింది. 201516లో చేపట్టిన కుటుంబ సర్వే ప్రకారం అధిక బరువు ఉన్న చిన్నారులు 2.1% నుంచి 3.4 శాతానికి చేరుకున్నారు. 2016లో 519 సంవత్సరాల వయసు గల 340 మిలియన్ల మంది పిల్లలు, యుక్తవయసులో ఉన్నవారు ఊబకాయంతో ఉండగా, 2020లో 5 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న 39 మిలియన్ల మంది పిల్లలు ఉన్నారు. దేశవ్యాప్తంగా కేవలం చిన్నారుల్లోనే కాదు, మహిళలు, పురుషుల్లోనూ ఊబకాయం పెరిగిపోతోంది. మహిళల్లో 20.6% నుంచి 24 శాతానికి, పురుషుల్లో 18.9 శాతం నుంచి 22.9 శాతానికి చేరింది. చిన్నారులు సహా పెద్దవారి లోనూ ఊబకాయం పెరిగిపోవడానికి శారీరక శ్రమ తగ్గిపోవ డం, ఆహార పద్ధతులే కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతు న్నారు. గత 15 ఏళ్లుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా ప్రజల ఆదాయాలు పెరిగాయి. ఆర్థికంగా ఎదగడమే భారతీ యుల్లో ఊబకాయం పెరగడానికి కారణ మని అభిప్రాయప డుతున్నా, ఆహార అలవాట్లు సరిగ్గాలేకపో వడం, జింక్ ఫుడ్స్ వంటివి ఎక్కువగా తీసుకోవడం మరో ప్రధాన సమస్యగా వైద్యులు పేర్కొంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) 25 దాటితే అధిక బరువుతో ఉన్నట్టే. బిఎంఐ 30 దాటితే అత్యంత అధిక బరువు. అదే ఊబకాయంగా పరిగణిస్తారు. శరీరంలో కొవ్వు ఎంత పెరిగితే, ఇన్సులిన్ చర్యకు అంత అడ్డంకి ఏర్పడుతుం ది. ముఖ్యంగా పొత్తికడుపు, కాలేయం, పాంక్రియాస్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు ఇన్సులిన్ ఉత్పత్తికి ఆటంకం కలుగుతుంది. భారతీయుల్లో కాలేయం, ప్యాంక్రియాస్‌లో కొవ్వు నిల్వలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఊబకాయం వల్లనే భారతదేశంలో కార్డియో వాస్కులర్ డిసీజ్, టైప్2 డయాబెటిస్, కీళ్ల సమస్యలు, స్లీప్ అప్నియా, కొన్ని క్యాన్సర్లు, శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నా రు. మానసిక ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర వుతున్నాయి. దేశ జనాభా ప్రయోజనాలను పొందాలంటే, ఆరోగ్య పారా మి తులను మెరుగుపర్చడానికి అనారోగ్యకరమైన ఆహార విధానా లను, పెరుగుతున్న ఊబకాయ రేట్లను తక్షణమే పరిష్కరిం చాల్సిన అవసరం ఉందని 202324 ఆర్థిక సర్వే పేర్కొంది. గత సంవత్సరం ఏప్రిల్‌లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తాజా ఆహార మార్గదర్శ కాలను జారీ చేసింది. దేశం లో మొత్తం వ్యాధుల భారంలో 56.4% అనారోగ్యకరమైన ఆహారాల వల్లనే దాపురిస్తోందని పేర్కొంది. చక్కెరలు, కొవ్వు తో నిండిన, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల విని యోగం అమాంతంగా పెరిగిపోతోందని ఆవేద న వ్యక్తం చే సింది. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయ డం, ఆహార విధానాలను మార్చుకోవడం ద్వారా ఊబకాయం సమస్య నుంచి బయటపడవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం చేయొద్దు..

**మా పొట్ట కొట్టొద్దు..ఆటో డ్రైవర్లు**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను రోడ్డున పడేసిందని ఎంసిపిఆర్ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ విమర్శించారు. ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంసిపిఆర్ యు పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం,దాని ప్రభావంతో రోడ్డున పడిన ఆటోడ్రైవర్లను పట్టించుకోవట్లేదని ఆయన అన్నారు.ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 15వేల చొప్పున జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధిని కోల్పోయి తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు.తమకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని,తమ ఉపాధిని దెబ్బతీసి..తమ బతుకులు రోడ్డు కీడ్చిందంటూ ప్రజల వద్ద భిక్షమెత్తుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముల్గే నక్క పై తాటి పండు పడ్డ చందంగా మారింది.అరకురా సంపాదనతో జీవితాలు వెల్లబోస్తా ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సులు తీసుకురావడం వల్ల ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారాయి అన్నారు.ఆటో డైవర్ల సంఘాలన్నీ ఒక్క తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకతీతంగా పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు.



ఒకపక్క పెట్రోల్,డీజిల్ ధరల తోటే సతమతమయితా ఉంటే కుటుంబాన్ని పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెల ఉన్నాయని ఆవేదన వెలగొచ్చారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాలను 50 సంవత్సరాల నుండి పైబడిన వారికి మాత్రమే ఫ్రీగా నడపాలని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ అందరికీ ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి,లేనియెడల మంచిర్యాల జిల్లాలోని ఉన్న ఆటో డ్రైవర్స్ అండ్ యూనియన్ నాయకులతో ఎంసిపిఆర్ యు పార్టీ కూడా ముందు ఉండి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,ఆరేపల్లి సతీష్, రాహుల్, రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాలం త్రివేణి సంగంలో నార్సింగి నాయకులు..



**నర్సింగ్,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)**మహా కుంభమేళంలో జనవరి 13న ప్రారంభమై ఫిబ్రవరి 27న ముగుస్తుంది.ఇప్పటికే ఈ ఆధ్యాత్మిక సమ్మేళనానికి ఇంచుమించు 63 కోట్ల భక్తులు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.ఇందులో భాగంగా చివరి రోజు ముందు మెదక్ జిల్లా నార్సింగి పట్టణానికి చెందిన మాజీ టెలికం బోర్డు మెంబర్, న్యాయవాది అంచనూరు రాజేష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, నార్సింగి వైశ్య సంఘం అధ్యక్షులు ఎర్రం శ్రావణ్ కుమార్,వంజరి సంఘం నాయకులు శ్రీనివాస్, కుంభమేళంత్రివేణి సంగమానికి పాల్గొని పుణ్యస్నానాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నార్సింగి మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఉండాలని పూజలు నిర్వహించామన్నారు.

## శివపార్వతుల ఆశీస్సులు జిల్లాపై ఉండాలి..

**పాక జ్ఞానేశ్వరి**



**కామారెడ్డి,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మహాశివరాత్రి సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ మాట్లాడుతూ...జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని,శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని, స్వామివారిని కోరుకున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జానకి సుధాకర్,ధర్మకర్త కోటేశ్వరరావు,హైకోర్టు న్యాయవాది సాయి సంతోష్ దంపతులు పాల్గొన్నారు.

## జనగామ శివాలయంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ పూజలు.





**గోదావరిఖని,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** శివరాత్రి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని జనగామ శ్రీ త్రిలింశ్వర రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అభిషేకం నిర్వహించిన అనంతరం ఎంపీ వంశీకృష్ణను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ ఎంపీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.పరమశివుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజల కష్టాలు తొలగి రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ అభివృద్ధికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ వంశీ కృష్ణ అన్నారు.

## హర హర మహాదేవ భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు




**కామారెడ్డి,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమోగుతున్నాయి. మహాశివరాత్రి పురస్కరించుకొని మద్దికుంట గ్రామంలో వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దర్శించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. త్రినేత్రుడిని స్మరిస్తూ భక్తి పరవశంలో మునిగి తేలుతున్నారు.విశ్వనాథుడిని దర్శించుకునేందుకు ప్రజలు ఉదయం నుంచి బారులు తీరారు. కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూరు మండల కేంద్రంలో శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయం తాడ్వాయి మండలం సంతపేట భీమేశ్వర ఆలయం దోమకొండ శివరామ మందిరం గడికోటలో ఉన్న మహాదేవుని ఆలయం రామేశ్వరం పల్లి గ్రామంలో ఉన్న అతి పురాతనమైన శివాలయం మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలకు భక్తులు హాజరై అభిషేకాలు చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రింకారేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేశారు. పిలిస్తే పలికే స్వామి శివుడు భక్తులకు శివుడికి శివరాత్రి పర్వదినం ఎంతో ప్రీతి పాత్రమైనది. శివరాత్రికి రెండు మూడు రోజులు ఉందన గాని నియమ నిష్టలను అలవర్చుకుంటారు.ఓం నమశ్శివాయ నామస్మరణ తో శైవ క్షేత్రాలు మారుమోగుతున్నాయి. ఉపవాసాలు జాగరణలతో శంభో శివ శంభో నామం జపిస్తున్నారు.శ్రీ మంగళ గౌరీ సమేత మరకతమహా లింగేశ్వర దేవాలయంలో సాయంత్రం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్య క్షత్రియ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీట్టు వెంకట్రావు,ఆలయ కమిటీ సభ్యులు రాజాగౌడ్,కృష్ణ గౌడ్, బహ్మాం,కిరణ్ కుమార్, మల్లికార్జున్, ఆనందరావు,శ్రీకాంత్ శ్రీధర్ పాల్గొన్నారు

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కథక్, భరతనాట్య ప్రదర్శనలు



**ఉప్పల్,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో శివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం పార్కి స్కూల్ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డాక్టర్ సాయి జీవన బృందంచే కథక్,భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.గణేష్ వందన,కాళీ కౌతం, అభినయ్ గీత్,కీర్తనై,తులసి దాస్ భజన, వర్ణం, సరస్వతి శివ కైలాశోన్కి వాసి మొదలైన అంశాలను కళాకారులూ కిషన్,మనస్వి,తేజేశ్వర్,సర్గ,జీవన లు ప్రదర్శించి మెప్పించారు.


## కాలేశ్వరంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతుల ప్రత్యేక పూజలు.





**మంథని,పెద్దపల్లి,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**మంథని నియోజకవర్గం మహదేవపూర్ మండలంలోని దక్షిణ కాశీగా పేరు గడించిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుధవారం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకుని,అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ వైఎస్ ఛైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, బీఆర్ఎస్ నాయకుడు జక్కు రాకేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో కిటకిటలాడిన ఆలయాలు..






**నిజాంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంజనేయ శివపంచాయతీన ఆలయంలో గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో లింగాభిషేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాస శివరాత్రి పర్వదినమున ఆలయంలో అభిషేకం,ఆంజనేయ స్వామికి చందనాభిషేకం కార్యక్రమాలు నిర్వహించామని ఈ శివరాత్రి రోజున ఉదయాన్నే భక్తులు శివ నామస్మరణతో ఆలయాలను దర్శించుకుని ఉపవాస జాగరణ చేపడతారన్నారు.సాయంకాల సమయంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు శివాలయంలో ఆ పరమశివుడిని దర్శించుకుని పండ్లపలహారాలు స్వామివారికి నైవేద్యంగా ప్రసాదించి ఉపవాస దీక్షను విరమించుకుంటారు.ఆ బోలాశంకరుని కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సుభిక్షంగా పండాలని,ఆ పరమేశ్వరుని కోరుకుంటూ గ్రామ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా..





### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎంక్లివ్ లో కాలనీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. అక్కడ నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్,బద్రుద్దున్,మల్లారెడ్డి, గణేష్,కాశీనాథ్,కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కిరణ్, రమేశ్, సుధీర్, రవికాంత్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిండుకుండలా గోదావరి..

**నేడు గోదావరిలో నీళ్లు లేక భక్తుల ఇబ్బందులు..**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**



**గోదావరిఖ,పెద్దపల్లి,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని గోదావరి నదిలో భక్తులు స్నానాలు చేయడానికి నీళ్ళు లేకపోవడం కాంగ్రెస్ అసమర్ధ పాలనను నిదర్శనమని,కేసీఆర్ పదేళ్ల పాలనలో నిండుకుండలా ఉన్న గోదావరి నేడు కాంగ్రెస్ పాలనలో నీళ్లు లేక వెలవెలబోతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు.బుధవారం గోదావరి నదిని సందర్శించిన చందర్ మాట్లాడుతూ...కేసీఆర్ ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరి నదిని నిండు కుండలాగా మార్చారని,తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో గోదావరి నదిపై తెప్పల పోటీలు నిర్వహించామని తెలిపారు.మహశివరాత్రిన భక్తులు స్నానం ఆచరించడం ఆనవాయితిగా వస్తున్నా సరైనా నీరు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని,ఇది కాంగ్రెస్ పార్టీ అసమర్ధత పాలనకు నిదర్శనమని,కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు.అబద్ధాలతో, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి






**జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష.**

**ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి26 (సూర్యరేఖ)** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని పెద్దపల్లి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రి సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని,సెక్టార్ అధికారులు,పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో దాదాపు 31 వేల పట్టభద్ర ఓటర్లు, 1100 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు.పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా,వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు.ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు,క్యూలైన్ల వద్ద టెంట్,ఇతర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రాడ్యుయేట్స్,ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి,వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని,ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి,స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,జిల్లా రవాణ అధికారి రంగారావు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రికి భక్తులపై మంత్రి శ్రీధర్ బాబుకు చిత్తశుద్ధి లేదు





**కావాలనే కాంగ్రెస్సోళ్లు మేడిగడ్డ బ్యారేజీను నిర్వీర్యం చేసిండ్లు..**

**మంత్రి ఇలాఖాలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం విడ్డూరమే..**

**ఇసుక కుంభకోణం కోసమే ప్రాజెక్టులో నీళ్లు ఆపడం లేదు..**


**భక్తుల మనోభావాలను గౌరవించకపోవడం బాధాకరం..**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం.**

**మంథని,పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** మంథని ప్రాంత ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే మహాశివరాత్రి పండుగ భక్తులపై మంథని ఎమ్మెల్యే,మంత్రికి చిత్తశుద్ధి లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని మంథనిలో నీళ్లు లేని గోదావరి నది తీరాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. మహాశివరాత్రి పండుగ రోజున ప్రతి ఒక్కరు గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించి శైవక్షేత్రాలను దర్శించుకోవడం సంప్రదాయంగా వస్తోందన్నారు.అయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఈనాడు మంథని గోదావరినదిలో చుక్క నీళ్లు లేకుండా చేశారని,కేవలం ఒక్క నీటి పాయ ఉంటే వేల సంఖ్యలో భక్తులు ఇబ్బందుల నడుమ స్నానాలు ఆచరిస్తున్నారని ఆయన వాపోయారు.కాంగ్రెస్ పార్టీ కావాలనే మేడిగడ్డ బ్యారేజ్ ను నిర్వీర్యం చేసి దానిపై ఏదో లబ్ది పొందాలని దుష్ప్రచారం చేసి 14 నెలలుగా నీళ్లు ఆపడం లేదన్నారు.మేడిగడ్డ బ్యారాజ్ లోని ఒక్క పిల్లర్ కుంగిపోవచ్చు కానీ పైన ఉన్న అన్నారం,సుందిళ్ల బ్యారేజ్ లకు ఎలాంటి ఇబ్బందులు లేకున్నా నీళ్లు నిలుపాలనే ఆలోచన చేయలేదన్నారు. మంత్రిగా ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా ఆ దిశగా ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం బాధాకరమన్నారు. కనీసం నీళ్లు నిలుపలేదని,సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఆనాడు తాను ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో బ్యారేజ్ ల నిర్మాణం జరుగలేదని,ఆనాడు గోదావరినదిలో నీళ్లు లేకపోతే గుండారం రిజర్వాయర్ నుంచి నీళ్లు తీసుకువచ్చి నదిలోకి ఎక్కించామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏనాడు ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచన చేయలేదని,మంచి చేయాలనే ప్రయత్నాలు చేయలేదన్నారు. నీళ్ల విషయంలో ఇటు వ్యవసాయ దారులను అటుప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దేవుడిని దర్శించుకునే ముందు పుణ్యస్నానాలు ఆచరించడం సంప్రదాయంగా బావించే ప్రజల మనోభావాలకు కనీసం గౌరవం ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,మంత్రి కళ్లు తెరిచి రాబోయే పండుగల వరకైనా మంథని గోదావరినదిలోకి నీళు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పలు శివాలయాలలో పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ లోని శివాలయం, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని సహస్ర రామలింగేశ్వర స్వామి దేవాలయం, మీర్పేట్ హెచ్ బి కాలనీలోని కైలాషగిరి మల్లికార్జున స్వామి దేవాలయం,నాచారం మహంకాళమ్మ దేవాలయం లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పలు శివాలయల్లో ప్రత్యేక పూజలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి ,ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్,ఈఓ. శ్రీనివాస్, అంజిరెడ్డి, సీతారాం రెడ్డి,విటల్ నాయక్,పెద్ది నాగరాజ్,పాకాల రాజు, అల్లురయ్య,అనిల్ కుమార్. మల్లారెడ్డి, బాబురావు, ప్రశాంత్,ఇమ్రాన్,ఆలయ ధర్మకర్తలు భూపాల్ రెడ్డి,బి. నరసింహ,శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, లింగస్వామి, భవాని వెంకట్రావు,ప్రకాష్, అరుణ్, కుమార్, విష్ణుకృష్ణ రెడ్డి,నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,వసునూరి ప్రకాష్ రెడ్డి,సంతోష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు అంజయ్య, శ్రీనివాస్, మల్లికార్జున్, సురేశ్, మహేందర్, నరేందర్, కిషోర్, రాజేష్, మల్లేష్, శ్రావణ్గౌడ్, సురేష్గౌడ్, ఆకాష్, అనిల్,సమ్మయ్య,లాజర్,ఉదయ్,జెమిని, వేణు, రమేష్, కాంతరావు,అంజయ్య,రాజయ్య, వేణు, సునీత, రాణి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే







**బెల్లంపల్లి,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుగ్గ శ్రీ రాజేశ్వర స్వామి దేవాలయానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజలు సుఖశాంతులతో ఉండాలని,ప్రతి ఒక్క భక్తుడు,బుగ్గ శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయానికి గుడికి వచ్చి ముక్కులు చెల్లించుకోవాలని వారు కోరారు.కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ మంద రవి కుటుంబ సభ్యులు మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు.భక్తుల దాహార్తిని తీర్చేందుకు, ఉపవాసం ఉన్న భక్తుల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,బండి ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర దేవాలయము నందు మహా అన్నదాన కార్యక్రమం..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర దేవాలయము నందు మహాశివరాత్రిని పురస్కరించుకొని సోనీ జ్యువెలర్స్ అధినేత దిలీప్ కుమార్ సోనీ,సురేష్ మర్ద ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దిలీప్ సోని మాట్లాడుతూ...ఈ కార్యక్రమాన్ని గత పది సంవత్సరాలుగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర దేవాలయము నందు దేవుడి ఆశీస్సులతో సంతోషంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం..




**నిజాంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లన్న మేడలమ్మ,ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి మేడలమ్మ,ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు.ఆ స్వామివారి కృపతో గ్రామ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.అనంతరం ఆలయం వద్ద అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంకాల సమయంలో ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పోరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్ లో పలు శివాలయాలలో పూజలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఉప్పల్ డివిజన్ లోని ఓల్డ్ భారత్ నగర్ లోని దేవాలయలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పలు శివాలయాల్లో మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వెలుగుగుట్ట శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులకు పండ్లు పంపిణీ చేసిన మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హబ్సిగూడ డివిజన్ లోని వెలుగుగుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో యువజన కాంగ్రెస్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పండ్లలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి,ఆలయ ఈఓ,కమిటీ చెర్మెన్ జన్ని రఘు, సభ్యులు జి.విజయ్ కుమార్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు అరుణ్ పటేల్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్,ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి,షేక్ షబ్బీర్, సుమన్,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని కలిసిన పెద్దపెల్లి ఎంపీ



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో బుధవారం పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని మర్యాదపూర్వకంగా కలిసి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.బెల్లంపల్లి నియోజక వర్గ అభివృద్ధిపై చర్చలు జరిపారు.అనంతరం నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.కలిసిన వారిలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రత్నం ప్రదీప్,ముచర్ల మల్లన్న సాయి కిరణ్,జమ్మికుంట విజయ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగుతున్న శైవక్షేత్రాలు..

**మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ..**

**పాల్గొని పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26** మహా శివరాత్రి సందర్భంగా నగర శివారు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.బుధవారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ముక్కంటికి జలాభిషేకం చేసి పత్రి సమర్పిస్తున్నారు. లింగమయ్య దర్శనం కోసం క్యూలైన్లలో బారులుతీరారు. ఓం నమః శివాయ్య పంచాక్షరీ మంత్రంతో ఆలయాలు మారుమోగాయి.రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకలను సందర్భంగా ఉమ్మడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివాలయంలో ఉదయం 5 గంటల నుంచి వేద పండితులచే రుద్రాభిషేకం, అభిషేకాలు, అర్చనలు మహోన్నతంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మహాశివరాత్రి రోజున సనాతన సేవా సమితి ఏర్పాటు చేసిన పండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ కురుమ చేతులమీదుగా పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...ఆ మహాదేవుని కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. చుట్టు పక్కల ప్రాంతాల కాలనీకి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సనాతన సేవా సమితి ఏర్పాటు చేసిన పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రతి ఒక్కరూ అభినందించారు.

## ఏడుపాయల వన దుర్గ మాతను సందర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు





**శివంపేట:ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మెదక్ జిల్లాలోని ఏడుపాయలలోని కొలువుదీరిన వన దుర్గామాతను మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి,శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, శివంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా,లు ఏడుపాయల వనదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లుట్ల గ్రామ అభివృద్ధి నా లక్ష్యం..

**అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్..**



**శివంపేట,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామంలోని స్కూల్లో ఉన్నటువంటి బోరు మోటర్ బోర్ గుంతలోనే పడిపోవడం జరిగింది.దీంతో గ్రామంలో నీటి సమస్య రావడంతో యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ తన సొంత డబ్బులు ఖర్చు చేసి మోటర్ ను బయటకు తీయించి యధావిధిగా మోటర్ ను బిగించారు.ఇప్పుడు నీటి సమస్య లేకుండా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవ రెడ్డి,సీనియర్ నాయకులు బేస్తా కిష్టయ్య, కమటాల భాస్కర్,పెద్దపల్లి సతీష్ ,గొల్ల స్వామి,బాసంపల్లి నర్సింలు,గాండ్ల ఆంజనేయులు, గుర్రాల బాలేష్,బుర్ర లింగం,బుర్ర వినయ్,సంద్ర విష్ణు,బండారి శ్రీకాంత్,భవీన్ రెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఓ వ్యక్తి అనుమానాస్పద మృతి



**మందమర్రి,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)**దమందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీపతి నగర్ కు చెందిన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితి చెందిన ఘటనపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.ఎస్సై కథనం మేరకు పట్టణంలోని శ్రీపతి నగర్ లో నివాసముంటున్న వేల్పుల సురేందర్ (35) ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతునికి దాదాపు మూడు సంవత్సరాల క్రితం గుండెకు సంబంధించిన ఆపరేషన్ కాగా,అప్పటినుండి ఇప్పటి వరకు ఆరోగ్యంగానే ఉన్నాడని,మంగళవారం సాయంత్రం మృతుని భార్య తన తల్లిగారింటికి వెళ్ళడంతో మృతుడు శ్రీపతి నగర్ లోని తన ఇంట్లో ఒంటరిగానే ఉన్నాడు.బుధవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో మృతుని ఇంటి ముందు ఉన్న దారిగుండా వెళుతున్న శ్రీపతి నగర్ కు చెందిన సరోజన అనే మహిళ ఇంటిగేటు లోపల బోర్ల బొక్కల పడిపోయి ఉండటాన్ని గమనించి చుట్టుపక్కల వారికి తెలుపడంతో అందరూ చేరుకుని,వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా,అక్కడకు చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించి మృతి చెందినట్టుగా నిర్ధారించారు. మృతుడు హార్ట్ ఎటాక్ వలన,మరే ఇతర కారణం వలన చనిపోయి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తూ మృతిని భార్య వేల్పుల భాగ్యలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,మృతికి కారణాలు తెలియలేదని,శవ పరీక్షలో వాస్తవాలు తెలుస్తాయని ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు.

## భక్తుడి ప్రాణాలు కాపాడిన పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్.



**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు.అందులో ఓ భక్తుడికి ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యాడు.అది గమనించిన పొత్కపల్లి పోలీసులు భక్తుడికి సీపీఆర్ చేసి అతడి ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఒరుసు శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని వెళుతున్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యాడు. గమనించిన పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ భక్తుడికి సీపీఆర్ చేసి అతడి ప్రాణాలను కాపాడాడు.అనంతరం పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించారు. భక్తులందరూ పోలీసుల సమయస్ఫూర్తిని మెచ్చుకొని శభాష్ పోలీస్ అని కొనియాడారు.

## బుగ్గ దేవాలయంలో ఆటో చార్జీలు వసూలు చేయడం ఆపేయాలి..

**ప్రెసిడెంట్ కట్ట రాంకుమార్**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయితీ పరిధిలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర సందర్భంగా బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతరలో ఆటోలకు పార్కింగ్ లో పార్కింగ్ చార్జీలు వాసులు చేయడంపై బుధవారం బెల్లంపల్లి ఆటో యూనియన్ మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ ఆలయ కమిటీపై విమర్శలు చేశారు.బుగ్గ జాతరలో ప్రయాణికులను తీసుకువెళ్లడానికి ఆటోపార్కింగ్ స్థలం లేకుండా వచ్చిన ప్రతి ఆటోకు ఆటో పార్కింగ్ ఛార్జ్ అక్రమంగా రూ.70 వేలు వసూలు చేస్తున్నారు.ప్రజల సౌకర్యం కోసం నడిపిస్తున్న ఆటోల దగ్గర వసూలు చేయడం ఏంటని విమర్శలు చేశారు.జిల్లా అధికారులు, ఎండోమెంట్ అధికారులు ఆటో పార్కింగ్ లేకపోవడంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.కాబట్టి అధికారులు ఆటో పార్కింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో పార్కింగ్ చార్జిలు ఎత్తివేయాలని,లేనియెడల జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.డైలీ నడుపుకుని జీవిస్తున్న ఆటోల దగ్గర నుంచి ఆటో పార్కింగ్ అక్రమంగా వసూలు చేస్తే ఊరుకోమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా చేరవేర్చుటలో ఆటో డ్రైవర్లది కీలకపాత్ర పోషిస్తున్న ఆటోల దగ్గర నుండి ఆటో పార్కింగ్ లో అక్రమ వసూల్ ఆపివేయాలి,లేనియెడల రానున్న జాతరలకు ముందే ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు





**శివంపేట,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాకు శాలువాలతో సన్మానించి పూల బొకేలు అందించి కేకులు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన మగ్ధంపూర్ లోని బెతాని సంరక్షణ కేంద్రం అనాధ శరణాలయంలో పండ్లు,బ్రెడ్స్, బిస్కెట్ ప్యాకెట్లు నిత్యవసర సరుకులు మహేష్ గుప్తా చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో మగ్దుంపూర్ తాజా మాజీ సోము అశోక్,తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ కమిటీ ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,సీనియర్ నాయకులు బసంపల్లి రామా గౌడ్,కృష్ణారావు, రమాకాంత్ రెడ్డి,ప్రణీత్ రెడ్డి,పీఎంజి యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్యను దర్శించుకున్న బీసీ నాయకులు బండారి గంగాధర్





**శివంపేట,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్తరప్రదేశ్ లో కొలువుదీరు అయోధ్య బాలరామయ్య ను మెదక్ జిల్లా శివంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ దర్శించుకున్నారు.ప్రత్యేక భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసా,నియమ నిష్టలతో దర్శించుకోవడం ఎంతో ఆనందనియకరం, అలాగే ఇలాంటి పుణ్యక్షేత్రాలు వీక్షించడం అనేది ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నామన్నారు.

## శివగంగా రాజరాజేశ్వర స్వామిలో ఆలయం లో ఎమ్మెల్యే సబిత పూజలు

**మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామిలో ఆలయం లో మహా శివ రాత్రి సందర్భంగా స్వామి వారిని,దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు, కౌశిక్ రెడ్డి. పూర్ణకుంబంతో స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు, అనంతరం. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో పాటు తనయుడు కౌశిక్ కలిసి మహారుద్రబిషేకం నిర్వహిం చారు. ఈసందర్భంగా సబిత మాట్లాడుతూ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మహేశ్వరం లో శ్రీ రాజరాజేశ్వరి శివగంగా భగవంతుని దర్శనం చేసుకోవడం సంతోషం. ఆ శివుని చల్లని చూపుతో ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యలు కూడా రైతులు గాని, మహిళల సమస్యలు అన్ని కూడా బయటపడాలని దేవుని వేడుకుంటున్నాం. ఎాఐఃఅ లో చిక్కిన 8 మందిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, భగవంతుడైన రక్షించాలని దేవుని ఆశీర్వాదంతో బతికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ఇక్కడకి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా మంచి ఏర్పాట్లు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం ప్రజలందరికీ మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





## స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26** ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని బుధవారం నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల శ్రీ వీరభద్ర మచిలేశ్వర స్వామిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దంపతులు దర్శించుకుని శివాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.భగవంతుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి పవిత్రమైన మహిమాన్వితదినమని పేర్కొన్నారు.శివుని కృపతో అందరూ ఆయురారోగ్యాలతో,శాంతి,సమృద్ధితో ఉండాలని ఆకాంక్షించారు.ఉపవాసాలు,జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఆయన శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు.

# షాదాన్ కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ డ్రైవ్..




## ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ అతీఖ్ ఉర్ రహమాన్

**గండిపేట్,ఫిబ్రవరి 26** విద్యార్థుల భవిష్యత్తు కోసం షాదాన్ కళాశాల విద్యార్థుల కోసం ప్లేస్ మెంట్ డ్రైవ్ ను నిర్వహించడం సంతోషంగా ఉందని షాదాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మ న్ డాక్టర్ షాఆలం రసూల్ ఖాన్ అన్నారు.గండిపేట్ మండల పరిధిలోని పీరంచెరువులోని షాదన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మెగా ప్లేస్మెంట్ డ్రైవ్,ఇంటర్న్ షిప్ విదేశాలలో ఉన్నత విద్య ఫెయిర్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 16 కంపెనీలు,11 విదేశాలలో ఉన్నత విద్యావకాశాలు అందించే విద్యార్థులకు అవకాశం కల్పించారు.షాదన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ షా ఆలం రసూల్ ఖాన్ నిర్వాహకులను అభినందించారు.ప్లేస్మెంట్ డ్రై వ్ ను సద్వినియోగం చేసుకోవాలని పాల్గొనే వారిని ప్రోత్సహించారు.విలువైన కెరీర్ అవకాశాలను అందించడంలో దాని ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతీఖ్ ఉర్ రహమాన్ ప్రారంభించి,వారి కృషిని, అంకితభావాన్ని అభినందిస్తూ డ్రైవ్లో ఎంపికైన విద్యార్థులందరినీ అభినందించారు. కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ మునీమ్ పాల్గొనే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ. ఎప్ప టికప్పుడు మారుతున్న జాబ్ మార్కెట్లో సాంకేతిక పురోగతికి అనుగుణంగా వారి నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. డాక్టర్ ఎస్‌కే సైదులు, ఈవెంట్ కన్వీనర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సైదులు,ఈవెంట్ కోసం 1000 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.వివిధ కళాశాలల నుండి




దాదాపు 400 మంది విద్యార్థులు బహుళజాతి కంపెనీల స్థానాలను పొందారు.డాక్టర్ ఇలియాస్,కో-కన్వీనర్,డీన్ ఆఫ్ అకడమిక్స్ అండ్ హెచ్‌ఓడీ,ఈసీఈ పాల్గొనే వారు తమ కెరీర్లో ప్లేస్మెంట్ను ఒక మెట్టుగా పరిగణించాలని కోరారు.డాక్టర్ కోరని రవీందర్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అండ్ నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ. విద్యార్థులు నైపుణ్యాలను నిరంతరం అప్ గ్రేడ్ చేస్తూ జీవితాంతం నేర్చుకునే వారుగా వారిని ప్రోత్సహించారు. సీఎస్ఈ కో-కన్వీనర్,హెచ్‌ఓడీ డాక్టర్ జి.శ్రీధర్,విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై మాత్రమే దృష్టి పెట్టకుండా,వారి వృత్తిపరమైన యాణాలలో ప్రత్యేకించబడే ఇతర నైపుణ్యాలను కూడా మెరుగుపరచుకోవాలని సూచించారు. డాక్టర్ అమైరుల్లా ఖాన్ లోధి,డీన్ ఆర్ అండ్ డీ విద్యార్థులను వ్యాపారవేత్తలుగా,ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిగా మారాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్య నిర్వాహకులు డాక్టర్ ఇంతియాజ్,డాక్టర్ రవి కుమార్,డాక్టర్ షకీర్ బాషా,కాషిఫ్ ఇక్బా ల్,ప్రొఫెసర్ సంపత్ కుమార్,ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, కే.మానస,విద్యార్థి వాలంటీర్లందరూ తదితరులు పాల్గొన్నారు.

# పరమశివుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి




## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26** పరమ శివుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని లక్ష్మీగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అడికే మారయ్య,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,కోశాధికారి అడికె జనార్ధన్, దేవాలయ కమిటీ సభ్యులు అడికే సురేష్,అడికే కృష్ణ,గౌరిగే శ్రీనివాస్,యెగ్గె శ్రీకాంత్,నవీన్ కుమార్, పద్మానంద్,ప్రభాకర్,దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**బందోబస్తుకు 174 మంది పోలీసులు**
**అమలులో 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ (144 సెక్షన్)**
**పోలింగ్ కేంద్రల వద్ద ఆంక్షలు పాటించాలి**
**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,ఫిబ్రవరి26(సూర్య రేఖ)** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.దీనికి సంబంధించి 174 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.8 రూట్స్ లలో ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందన్నారు.స్ట్రైకింగ్ ఫోర్స్ క్యూఆర్టీలు డీఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు.సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. పౌరులు, ఓటర్లు నియమ,నిబంధనలు పాటించాలని ఎస్పీ కోరారు.ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని,క్యూ లైనులో నిల్చొని ఓటు వేయాలన్నారు.ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు,ప్రచారం ఎవరు చేయవద్దు సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ పరికరాలకు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదని గ్రహించాలన్నారు.163 బీఎన్ ఎస్ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉందన్నారు. పోలింగ్ బూత్ వద్ద 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయన్నారు.

## గంగపుత్రుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి మంగళ హారతులు తెప్పోత్సవం..




**నిజాంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మహాశివరాత్రి పురస్కరించుకొని బుధవారం గంగపుత్ర యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి మంగళహారతులు తెప్పోత్సవ కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగపుత్ర కుల సంఘం ప్రతి ఇంటి నుండి మంగళ హారతులు తెప్పోత్సవ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని,ఈ హారతులను స్థానిక మల్కాచెరువులో ఉన్న గంగమ్మ ఆలయంకు ఊరేగింపుగా తీసుకువెళ్లి శివపార్వతుల విగ్రహాలకు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర యూత్ సభ్యులు పంపరి శేఖర్,శివకుమార్,పంపరి నణేష్,లింగం,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు కిస్మత్ పూర్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బండ్లగూడ,ఫిబ్రవరి 26**కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.మల్లేష్ రాజు తెలిపారు.సెక్షన్ పరిధిలో రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు శ్రీ సాయికాలనీ,ప్రభుత్వ పాఠశాల,రాఘవేంద్ర కాలనీ,ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్,రాధా రియాలిటీ,వివేకానందకాలనీ, యాదాద్రికాలనీ, ఓంనగర్ కాలనీ,ఎస్ ఎంఎంక్లేవ్ 1,2, పూజా విల్లాస్,రాక్ చర్చ్,కీర్తి విల్లాస్,కిస్మత్ పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కిస్మత్పూర్ గ్రామం,రాఘవేంద్ర కాలనీ,శివ సాయికాలనీ,బాబమ్మ కాలనీ,మైత్రి కాలనీ,వినాయకనగర్,మారుతికాలనీ, విల్లాగ్రీన్,ఆద్య విల్లాస్,ఓఎన్ ఎక్స్ విల్లాస్,గృహ శిల్పి,గిరి దారి అపార్ట్మెంట్,హనుమాన్ టెంపుల్, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు ఆరే మైసమ్మ ప్రధాన రహదారి,కాళికానగర్,ఎన్ ఎఫ్ సి కాలనీ,మల్లికార్జున నగర్,ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1,5,న్యూ కేర్ హాస్పిటల్,గాయత్రి నగర్,వికాస్ నగర్, ద్వారకానగర్,యాదవ మిత్రకాలనీ,షిరిడి సాయి బాబా కాలనీ,ప్రశాంత్ కాలనీ,ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్,భారతి నగర్ ప్రాంతాలలో విద్యుత్ పనుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరాను అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయం..





**శివంపేట,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** ముఖ్యమైన తెలుగు పండు గలో మహాశివరాత్రి ఒకటి ఏటా మాఘ బహుళ చతుర్దశి శివరాత్రి జరుపుకుంటాం.ప్రతినెల కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి వేళ కూడా ప్రార్థనలు చేస్తున్నప్పటికీ మహా శివరాత్రి మరింత ప్రత్యేకమైనది.ఈ మహా శివరాత్రి పండుగ సందర్భంగా శివంపేట మండల కేంద్రంలోని ప్రాచీన దేవాలయంలో భక్తుల రద్దీ చాలా నెలకొన్నది.ఉపవాస దీక్ష ఉన్న భక్తులు ఆలయానికి సందర్శించి ఆలయంలో గల శివలింగానికి అభిషేకాలు నిర్వహించి ఉపవాసం దీక్ష విరమించారు.

# గ్రేటర్ కైలాసగిరి...చిన్న అనంతగిరి స్వర్ణోత్సవాలకు పోటెత్తిన భక్తజనం..





**రుద్రాభిషేకంతో ప్రారంభమైన శివరాత్రి పూజలు..**
**తెల్లవారుజాము నుంచే బారులు తీరిన భక్తులు..**
**ఉమామహేశ్వరున్ని దర్శించుకున్న 70వేల మంది భక్తజనం.**
**భక్తజన తాకిడికి అనుగుణంగా ఏర్పాటు చేసిన ప్రణవ భక్త సమాజం..**
**బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు..**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26** గ్రేటర్ కైలాసగిరిగా భక్తులను ఆకట్టుకుంటున్న రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పరిధిలోని చిన్న అనంతగిరిలో ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో 50వ సంవత్సరం మహాశివరాత్రి స్వర్ణోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి.మహాశివరాత్రి పర్వదినం కావడంతో బుధవారం భక్త జనం పోటెత్తింది.శ్రీ ఉమామహేశ్వర లింగానికి,ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాశీ లింగాలకు అభిషేక పూజలు చేయడానికి తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు.ఓం నమశ్శివాయ, హర హర మహాదేవ అంటూ వేడుకున్న భక్తుల నినాదాలు నిన్నంటాయి తెల్లవారుజామున మూడు గంటలకు రుద్రాభి షేకంతో ఉమామహేశ్వర లింగానికి అభిషేక పూజలు ప్రారంభమయ్యాయి.భక్తులు మధ్యాహ్నం వరకు స్వయంగా అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులే నేరుగా వెళ్లి స్వామి వారిని అభిషేకించి,దర్శించుకునే భాగ్యంకేవలం చిన్నఅనంతగిరి శివాలయానికే ప్రత్యేకం.. దాదాపుగా ఉదయం నుండి సాయంత్రం వరకు 60 నుండి 70 వేల మంది భక్తులు తరలివచ్చినట్లు ప్రణవభక్త సమాజం ప్రతినిధి బృందం వెల్లడించింది. ఉమామహేశ్వరున రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్, రాజేంద్రనగర్ సిఐకస్ట్రో, అత్తాపూర్ సిఐ,రాజేంద్ర నగర్ బిజెపి ఇంచార్జ్ తొకల శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు.శ్రీ ప్రణవ భక్త సమాజము అధ్యక్షులు మోంద్ర నర్సింహా,ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్,ఉపాధ్యక్షులు సనివెల్లి కృష్ణ ,బర్ల మల్లారెడ్డి,కోశాధి కారి ఎస్.బీ.హరి నాథ్,కార్యదర్శి కొండమీది హరినాథ్, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, మోంద్ర కొమురయ్య ,ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్,మోంద్ర ఐలయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్.జయా నంద్ రెడ్డి, ఎం.బాలు, శ్రీకాంత్,పెంటల సుధాకర్ రెడ్డి,మ్యా డం రాము,సోమారం సురేష్ ,సాబాధ ఆనంద్, రావుల గండయ్యా,రావుల జగన్, ఏం రాజు, కే.ప్రసాద్,ఇ. సహదేవ రెడ్డి,ఎస్.రమేష్, బీ.దయాకర్, గురుప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి భారతదేశ ఆధ్యాత్మికలో ఎంతో ముఖ్యమైనది..

**మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26** ఆ మహాశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మహా శివరాత్రి పర్వదినాన్ని పుర్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ మల్లన్న దేవాలయంలోని శివాలయం,గగన్ పహాడ్ శ్రీ పటిక లింగం శివాలయం స్వామి వారి ప్రత్యేక పూజ,అభిషేకం కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా కిషన్ రెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలందరికీ మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మహాశివరాత్రి అనేది భారతదేశ ఆధ్యాత్మికలో ఎంతో ముఖ్యమైనదని, మహాశివరాత్రి శివపార్వతుల వివాహం జరిగిన రోజు అని,శివుడు తాండవం చేసే రోజు ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంత ప్రాముఖ్యమైనదన్నారు.మహాశివరాత్రిని శివుని పెళ్లిరోజుగా భావిస్తారని,ఈరోజు శివుడు తన శత్రులందరినీ జయించిన రోజుగా భక్తులు భావిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్లోని ముఖ్య నాయకులు,కార్యకర్తలు,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హరహర మహాదేవ శంభో శంకర'

**- శివనామస్మరణతో మార్మోగిన చిన్న అనంతగిరి శివాలయం..**
**ప్రత్యేక పూజలు చేసిన శ్రీనివాస సేవ సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్**




**రాజేంద్రనగర్, ఫిబ్రవ రి 26** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్? అత్తాపూర్ చిన్న అనం తగిరి శివాలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీనివాస సేవ సమితి చైర్మన్ పెండ్యాల సా యి మల్లిక్ ఉదయమే శివాలయాలకు వెళ్లి లింగా కారుడైన నీలకంఠేశ్వరుడికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిదంపతు లైన శివపార్వతులను దర్శించుకునేందుకు ఆయా కాలనీల లో చిన్నా,పెద్ద అందరూ తెల్లవారుజాము నుంచే శివాల యాలకు క్యూకట్టారు.శివుని దర్శించుకున్న వారిలో అటెం టెడ్ విత్ కమిటీ మెంబర్స్ మల్లారెడ్డి,విజయ్ కుమార్, బాలు, శ్రీకాంత్, శివ, రాహుల్, సాయి కిరణ్, దినేష్, సుజీత్, రాజేష్,తదితరులు ఉన్నారు.

## బలివే గ్రామంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘణ

**ఏలూరు :** నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం బలివే గ్రామంలో ఇష్టారాజ్యంగా ఎన్నికల కోడ్ ఉల్లంగణ జరుగుతోంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే గ్రామంలో అడుగడుగున అధికార పార్టీ బ్యానర్లు కనిపించాయి. శ్రీ భలే రామలింగ స్వామి ఆలయానికి వివిధ జిల్లాల నుండి భారీగా వస్తున్న భక్తులు కూటమి నేతలు కట్టిన బ్యానర్లు చూసి ఆశ్చర్యపోతున్నారు. అధికారులు ఎలాంటి అనుమతులు లేవని తెలిపినా అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు పట్టించుకోలేదు. గురువారం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేడు బ్యానర్లు కట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**శ్రీశైలం:** శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివదీక్ష శిబిరముల వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం బుధవారం రోజు ఉదయం శ్రీశైలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్.యమ్.స్వరూప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 100 మందికి పైగా కాలినడకన వచ్చిన భక్తులకు ఆయుర్వేద వైద్యం ఉచితంగా అందించడం జరిగింది.

## మహా శివరాత్రి పర్వాదిన కృషి ఐటీఐ క్యాంపస్‌లో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన

**భువనగిరి,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**మన పురాణాలు,ముఖ్యమైన పండుగలు,దేవుళ్ల గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్రహ్మకుమారిస్ ఇన్చార్జి బికే చంద్రావతి అన్నారు.మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భువనగిరి బంజారాహిల్స్ లో కృషి ఐటిఐ క్యాంపస్ లో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రదర్శనను ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.బ్రహ్మకుమారిస్ ఇన్చార్జి బికే చంద్రావతి మాట్లాడుతూ..ఈ మహాశివరాత్రి పర్వదినం రోజున ఇలాంటి కార్యక్రమాలను ప్రదర్శించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.భారతదేశం మొత్తం తిరిగి చూడలేని వారికి మొత్తం 12 జ్యోతిర్లింగాలు ఒకే చోటికి తీసుకువచ్చి మహాశివరాత్రి పర్వదినాన దర్శన భాగ్యం ఇచ్చినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బికే చంద్ర,బికె రామేశ్వర్,బికె లావణ్య,బికె బ్రహ్మచారి,డీకే అరుణ,బికె శివాని,బికే ప్రేమలత,బికె జహంగీర్ తోపాటు కృషి ఐటిఐ,శ్రీ వాగ్దేవి జూనియర్, ఒకేషనల్,శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్



దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్నారు.

## రామాయంపేటలో మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..



**శైవ మందిరాలకు పోటెత్తిన భక్తులు**

**రామయంపేట,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామాయంపేట మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి.ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు శివాలయానికి వెళ్లి భక్తి శ్రద్ధలతో శివునికి అభిషేకాలను నిర్వహించారు.హర హర మహాదేవ.. శంభో శంకర..అంటూ భక్తులు చేసిన నినాదాలతో దేవాలయాలు మారుమోగిపోయాయి. రామయంపేట,నిజాంపేట మండలాల్లోని దాదాపుగా అన్ని గ్రామాల్లో ఉన్న శివాలయాల్లోకి భక్తులు,ప్రజలు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. రామాయంపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం, (సీతయ్య గుడి)నగరేశ్వర దేవాలయం,అయ్యప్ప స్వామి దేవాలయం,



శాంతమ్మ గుడి,మార్కండేయ మందిరం ఇంకా పలు దేవాలయాలకు భక్తులు వెళ్లి అభిషేకం నిర్వహించి,ఉపవాస దీక్షలు విరమించారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అఖండ జ్యోతి పాదయాత్రలో పాల్గొన్న ఎంపీఆర్

**ఉప్పల్,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి 30వ అఖండ జ్యోతి పాదయాత్రలో ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.అఖండ జ్యోతి పాదయాత్ర ఉప్పల్ కు చెందిన మేకల సుధాకర్ రెడ్డి,మేకల రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు.శుక్రవారం రాత్రి రథం ఉప్పల్ కు చేరుకుంది.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, మిగతా కాంగ్రెస్ నేతలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అఖండ పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ అఖండ పాదయాత్రలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల సుధాకర్ రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి, సుధాకర్ షెట్టి,మేకల రామకృష్ణ రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి,



పాలడుగు లక్ష్మణ్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు

## కూడవెల్లి దేవస్థానంలో ఉచిత వైద్య శిబిరం..



**రామయంపేట,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** కూడవెల్లి గ్రామంలో మహాశివరాత్రిగా పురస్కరించుకొని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు రామాయంపేటలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం దేవస్థాన ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరంలో దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు,ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది.ఈ క్యాంపులో సుమారుగా 200 మంది క్యాంపులో పాల్గొన్నారు.ఈ క్యాంపు నిర్వహణలో భాగంగా ఆలయ సిబ్బంది,అర్చకులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు అక్కడికి విచ్చేసిన భక్తులందరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. హాస్పిటల్ యాజమాన్యం దేవస్థానానికి విచ్చేసిన భక్తులందరికీ ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ క్యాంప్ లో డాక్టర్ నాగరాజ్, మార్కెటింగ్ ఇన్చార్జ్ నరేష్,అఖిల్,సునంద,అంకిత,సౌజన్య లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దంపతులు



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 26 (సూర్యరేఖ)** స్వామివారికి అభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాలతో సన్మానించి సత్కరించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.పరమశివుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారినివేడుకున్నారు.బెల్లంపల్లి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిపించడం వలన మహా శివుని దర్శన భాగ్యం కలిగిందని,ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ సహాయంతో రోడ్డు నిర్మించుకుందామని,అలాగే బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి దశలో ముందుకు తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,నాతరి స్వామి,బండి రాము,బండి లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# భార్య నిక్కీ గల్రానీతో విడాకుల వార్తలు

## సంచలన విషయం బయట పెట్టేసిన హీరో ఆది

నటుడు ఆది పినిశెట్టి గురించి తెలుగు ఆడియెన్స్ కు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. స్టార్ డైరెక్టర్ రవిరాజా పినిశెట్టి వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు ఆది. హీరోగా, విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా రంగస్థలంలో రామ్ చరణ్ అన్నయ్య పాత్రలో ఆది నటన అందరికీ కన్నీళ్లు తెప్పించింది. కాగా గతంలోలా ఇప్పుడు ఎక్కువగా సినిమాల్లో కనిపించడం లేదీ ట్యాలెంటెడ్ యాక్టర్. ఆది చివరిగా 2023లో రిలీజైన పార్ట్ నర్ సినిమాలో నటించాడు. మళ్లీ ఇప్పుడు శబ్ధం సినిమాతో మన ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఫిబ్రవరి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. దీంతో ఈ సినిమా ప్రమోషన్లలో ఆది చురుగ్గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలోనే తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడు. ఇదే సందర్భంగా తన భార్య ప్రముఖ హీరోయిన్ నిక్కీ గల్రానీతో విడిపోతున్నట్లు వస్తోన్న వార్తలపైనా ఈ నటుడు స్పందించాడు. “నిక్కీ నాకు మొదటి నుంచి మంచి స్నేహితురాలు. నా కుటుంబసభ్యులకు కూడా ఆమె అంటే ఎంతో ఇష్టం. మా ఇంట్లో వాళ్లు కూడా నిక్కీకి బాగా నచ్చారు. ఆమెతో ఉంటే నేను సంతోషంగా ఉంటాననిపించింది. అందుకే ఇరు పెద్దల అంగీకారంతోనే మేము వివాహం చేసుకున్నాం. మేం ఎంతో సంతోషంగా జీవితాన్ని కొనసాగిస్తున్నాం. అయితే ఈ మధ్యన మేమిద్దరం విడాకులు తీసుకుంటున్నామని యూట్యూబ్‌లో కథనాలు వచ్చాయి. మొదట వాటిని చూసి నేను షాకయ్యాను. బాగా కోపం వచ్చింది. ఆ తర్వాత ఆయా ఖాతాల్లో ఉన్న పాత వీడియోలు చూశాను. వారు అన్నీ ఇలాంటి వీడియోలే పెడుతున్నారని అర్థమైంది. దీంతో వాళ్లను పట్టించుకోకపోవడం మంచిదనిపించింది. క్లిక్స్ కోసం ఎంతకైనా తెగిస్తారని అప్పుడే నాకు అర్థమైంది’ అని ఆది పినిశెట్టి చెప్పుకొచ్చారు. ఆది పిని శెట్టి, నిక్కీ గల్రానీలది ప్రేమ వివాహం. వీరిద్దరూ పలు సినిమాల్లో హీరో, హీరోయిన్లుగా నటించాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడ్డారు.ఆ తర్వాత పెద్దల అనుమతితో 2022 మే 18న పెళ్లిపీటలెక్కారు.



# వీరమల్లు కోసం గుర్రపు స్వారీ చేసిన నిధి



ఏపీ డిప్యూటీ సీఎం అయ్యాక పవన్ కళ్యాణ్ నుంచి వస్తున్న మొదటి సినిమాగా హరిహర వీరమల్లు మీద క్రమంగా అంచనాలు ఊపందుకుంటున్నాయి. మూడేళ్ళ నిర్మాణం వల్ల హైప్ కొంచెం తక్కువగా ఉందని ఫ్యాన్స్ ఫీలవుతున్నా వాళ్ళ ఊహలకు ఏ మాత్రం అందని రీతిలో విజువల్ గ్రాండియర్ ఉంటుందని యూనిట్ సభ్యులు ఊరిస్తున్నారు. ఇప్పటిదాకా రెండు పాటలు వచ్చేశాయి. మాట వినాలి గురుడా మాట వినాలి క్రమంగా ఎక్కుతుండగా, కొల్లగొట్టినాదిరో మాస్ ఆడియన్స్ కి నచ్చేస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ ఈ మూవీలో తను పోషిస్తున్న పంచమి పాత్రతో పాటు మరికొన్ని ముచ్చట్లు పంచుకుంది. ఇంకొక్క పాటకు సంబంధించి కేవలం రెండు రోజుల షూట్ మాత్రమే నిధికి పెండింగ్ ఉంది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కు మంచి డాన్స్ సీక్వెన్సులు ఇందులో ఉండబోతున్నాయి. వాటికి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇంకా వదల్లేదు. గతంలో నిర్వహించిన వర్క్ షాప్ లో ప్రాక్టీస్ ఆల్రెడీ అయిపోయింది కాబట్టి ఇకపై టైం వేస్ట్ చేయడం లాంటివి ఉండవు. వీరమల్లు కోసం ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, క్లాసికల్ డాన్స్ నేర్చుకుంది నిధి అగర్వాల్. పంచమి ఫ్లాట్ క్యారెక్టర్ కాదు. బోలెడు ట్విస్టులు, షేడ్స్, మలుపులు ఉంటాయి. రెండో భాగానికి సంబంధించిన కొన్ని ఎపిసోడ్స్ ఆల్రెడీ షూట్ చేయడం అయిపోయింది. చూశారుగా పంచమి చెప్పుకునే కబుర్లు.



# పూజా హెగ్డేను అలా చూసి తట్టుకోగలరా?

పూజా హెగ్డే హీరోయిన్‌గా అరంగేట్రం చేసి దశాబ్దం దాటింది. కానీ ఇన్నేళ్లు గడిచినా ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్‌గానే చూస్తున్నారు. ఆమె నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేసింది తక్కువ. ‘అరవింద సమేత’ లాంటి కొన్ని చిత్రాల్లో మాత్రమే కొంత నటనకు ప్రాధాన్యం లభించింది. అలాంటి పాత్రల్లోనూ ఆమె గ్లామరే హైలైట్ అయింది తప్ప.. నటన గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. అందం కోణంలో తప్ప నటన కోసం చూడని కొద్దిమంది హీరోయిన్లలో పూజా ఒకరని చెప్పాలి. అలాంటి హీరోయిన్లను డీగ్లామరస్, పెయిన్ ఫుల్ క్యారెక్టర్లలో చూడడానికి ప్రేక్షకులు ఇష్టపడరు కూడా. గతంలో కాజల్ అగర్వాల్ కూడా ఈ కోవకే చెందేది. ఐతే పూజా కెరీర్లో తొలిసారిగా డీగ్లామరస్ రోల్ చేయబోతోందని.. ఆమెను ఒక షాకింగ్ క్యారెక్టర్లో రాఘవ లారెన్స్ చూపించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. కాంఛన సిరీస్‌లో నాలుగో సినిమా తీయడానికి రాఘవ లారెన్స్ రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో పూజా హెగ్డేను కథానాయికగా ఎంచుకున్నాడు. ఆమె ఈ సినిమాలో చెవిటి-మూగ అమ్మాయిగా కనిపించబోతోందనే వార్త ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పూజా లాంటి గ్లామర్ హీరోయిన్ ఇలాంటి పాత్ర చేయడం ఏంటి అని తన ఫ్యాన్స్ అవాక్కవుతున్నారు. ఇంతకుముందు ‘గంగ’ (కాంఛన-3)లో సినిమాలో నిత్యా మీనన్‌ను దివ్యాంగురాలిగా చూపిస్తే బాగానే కుదిరింది.

# తెలుగులోనూ వచ్చేస్తున్న శంభాజీ మహారాజ్!

ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాధ ‘ఛావా’ గా రూపుదిద్దుకుని, జాతీయ స్థాయిలో విశేష ఆదరణ పొందుతోంది. ఈ సినిమాను హిందీతో పాటు ఇతర భారతీయ భాషల్లోనూ అనువదించి విడుదల చేసి ఉంటే బాగుండేదని కొన్ని రోజులుగా వివిధ వర్గాలు కోరుతున్నాయి. మిగిలిన భాషల సంగతి ఎలా ఉన్నా... తెలుగువారి కోరిక మాత్రం ఇప్పుడు నెరవేరబోతోంది. మార్చి 7న ఈ సినిమాను తెలుగులో డబ్ చేసి అల్లు అరవింద్ కు చెందిన గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేయబోతోంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్ కు ఈ అవకాశాన్ని దినేశ్ విజన్ కు చెందిన మాడ్డాక్ ఫిలిమ్స్ సంస్థ ఇచ్చింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప -2’ సినిమాతో హిందీలో ‘ఛావా’ విడుదల కావాల్సి ఉంది. కానీ ‘పుష్ప’ ఫీవర్ కు భయపడి ‘ఛావా’ చిత్రం విడుదలను మేకర్స్ వాయిదా వేసుకున్నారు. అది ఓ రకంగా ఇద్దరికీ కలిసొచ్చింది. ఎందుకంటే... ‘పుష్ప -2’లో నటించిన రశ్మికా మందణ్ణే ‘ఛావా’లోనూ నాయిక పాత్రను పోషించింది. ఇప్పుడు ‘ఛావా’ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ పంపిణీ చేయడం కూడా అందరికీ ఆనందాన్ని ఇస్తోంది. ప్రస్తుతం గీతా ఆర్ట్స్ సంస్థ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నిర్మిస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ ‘ది గర్ల్ ఫ్రెండ్’లో రశ్మికా మందణ్ణ టైటిల్ రోల్ ప్లే చేస్తోంది. ఓ రకంగా ఆమెతో గాఢానుబంధం ఉన్న సంస్థే ‘ఛావా’ తెలుగు వర్షన్ ను విడుదల చేస్తోంది. విక్కీ కౌశల్ శంభాజీగా నటించిన ‘ఛావా’లో, రష్మిక మందణ్ణ యేసుబాయి భోంస్లేగా, అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా, డయానా పెంటీ జినత్-ఉన్-నిస్సా బేగంగా, అశుతోష్ రాణా హంబిర్రావ్ మోహితేగా, దివ్య దత్తా సోయారా బాయిగా నటించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,